Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 90 హైదరాబాద్ గురువారం 23 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04






## కేసీఆర్ దగ్గర కారు మాత్రమే ఉంది స్టీరింగ్ వేరేవాళ్ల వద్ద ఉంది

- రెండున్నరేళ్ల పాటు అర్హులైన పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాం
- కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఉంటే ఇలాంటివి ఇచ్చి ఉండేవి కావు
- బీజేపీ గెలిస్తే శుద్ధమైన మంచి నీరు, ఉచితంగా 5 కిలోల బియ్యం
- స్మృతి ఇరానీ

2లో..

## తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ మోసం చేశారు

- కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని విమర్శలు
- ఈ పదేళ్లలో కేసీఆర్ కుటుంబమే అభివృద్ధి చెందిందని మండిపాటు
- దళితబంధులో ప్రజాప్రతినిధులు 30 శాతం కమీషన్ తీసుకున్నారు
- బీజేపీ అధినేత జేపీ నడ్డా

2లో..





2లో..

## కేసీఆర్ బక్కోడు కాదు బకాసురుడు

### ఫామ్ హౌస్ లో పడుకునే కుంభకర్ణుడు

**కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు దుబ్బాక ప్రచారంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి**

## స్నేహం రాజకీయం వేరు

### కేసీఆర్, రేవంత్‌తో నాకు మంచి పరిచయాలున్నాయి

కొత్తగూడెం ఎన్నికల ప్రచార సభలో జనసేనాని పవన్



తెలంగాణ వీణ, దుబ్బాక : గత పాలకుల తప్పులో తెలంగాణలో మళ్లీ పునరావృతం అవతున్నాయని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. 2004 నుంచే తెలంగాణలో అవినీతి మొదలైంది.. ఇప్పటికీ కొనసాగుతుందోని చెప్పారు. కొత్తగూడెంలో బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థుల తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు గత పాలకులు చేసిన తప్పులే ఇప్పుడూ పునరావృతం అవుతున్నాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కొత్తగూడెంలో ప్రచార సభలో పాల్గొన్న

మిగతా 2లో..







## ఆగం కావొద్దు ఆలోచించి ఓటేయండి

- మీరు వంట చేసి పెట్టండి మేం వడ్డిస్తామన్న చందంగా కాంగ్రెస్ తీరు ఉందన్న కేసీఆర్
- మీ ఓటు అయిదేళ్ల రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందని వ్యాఖ్య
- ఫాక్స్ కాన్ పరిశ్రమతో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయన్న కేసీఆర్
- మహిళా మంత్రిపై కేసీఆర్ ప్రశంసలు

తెలంగాణ వీణ, హైదరాబాద్: ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ఐదేళ్లు ఆగమవుతుందని సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరించారు. మహేశ్వరంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న కేసీఆర్.. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రైతుబంధు ఎకరానికి రూ. 16 వేలు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. రైతులకు 24 గంటల విద్యుత్ వృథా అంటున్నారని.. మూడు గంటలు కరెంట్ సరఫరా చేస్తే సరిపోతుందని రేవంత్ అన్నారని కేసీఆర్ ధ్వజమెత్తారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ చెబుతోందని.. ధరణి స్థానంలో

మిగతా 2లో..

## ఆ రెండు పార్టీలు తోడు దొంగలు

- బీఆర్ఎస్, బీజేపీలపై విజయశాంతి విమర్శలు
- అందరికీ చుక్కలు చూపించే వరంగల్ వాసులను కేసీఆర్ మోసం చేశారని ధ్వజం
- ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడ్డారు : విజయశాంతి

2లో..



## జలజగడం



తెలంగాణ వీణ, విజయవాడ : కృష్ణా నదిపై ఉన్న జల విద్యుత్తు కేంద్రాల విషయంలో తెలంగాణ ప్రభుత్వమిచ్చిన జీఓ 34ను కొట్టేయాలని ఏపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ విద్యుత్ కేంద్రాలను కేఆర్ఎంబీకి అప్పగించాలని ఏపీ కోరుతోంది. కృ ష్ణా జలాల వినియోగానికి సంబంధించిన ఇత ర పిటిషన్లతో కలిపి వినాలని తెలంగాణ ప్రభు త్వ న్యాయవాది న్యాయమూర్తికి విన్నవించా రు. కేసుల వివరాలు సమర్పిస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం చెప్పిం ది. ఆంధ్ర ప్రదేశ్ మధ్యంతర ఉత్తర్వులు కోరుతున్నందున ఈ కేసు విచారణ తేదీని తొలుత నిర్ణయిస్తామని చెబుతూ తదుపరి విచార ణను వచ్చేనెల 12కు వాయిదా వేశారు. ఆలోపు ఇరుపక్షాలవారు అదనపు డాక్యు మెంట్లు సమర్పించడానికి అంగీకరించారు. తెలంగాణలో

మిగతా 2లో..

## తెలంగాణకు రెయిన్ అలర్ట్

- నేటి నుంచి 3 రోజులు వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం
- తెలంగాణలో వర్షాలకు ఛాన్స్
- వాతారవణశాఖ హెచ్చరికలు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో వచ్చే మూడ్రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని అన్నారు. తెలంగాణలో వర్షాలపై

మిగతా 2లో..

### కేసీఆర్ దగ్గర కారు మాత్రమే ఉంది
# స్టీరింగ్ వేరేవాళ్ల వద్ద ఉంది

తెలంగాణ వీణ, హైదరాబాద్ : కరోనా నేపథ్యంలో మరో రెండున్నరేళ్ల పాటు అర్హులైన పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నామని, కానీ కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఉంటే ఇలాంటివి ఇచ్చి ఉండేవి కావని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ అన్నారు. ఆమె గురువారం ఖైరతాబాద్‌లోని ఆనంద్ నగర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ దగ్గర కేవలం కారు మాత్రమే ఉందని, స్టీరింగ్ మాత్రం వేరేవాళ్ల చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. దళితబంధులో అసలైన లబ్ధిదారుల కంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే లబ్ధి పొందారని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో మంచి నీటి సమస్య ఉందని, బీజేపీ అధికారంలోకి వస్తే శుద్ధమైన నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ఉచితంగా 5 కిలోల బియ్యం ఇస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా అందరికీ ఉచితంగా కోవిడ్ వ్యాక్సీన్లు వేయించారని గుర్తు చేశారు. ఖైరతాబాద్ బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### తెలంగాణ ఉద్యమకారులను
# కేసీఆర్ మోసం చేశారు

తెలంగాణ ఉద్యమకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. గురువారం ఆయన నిజామాబాద్‌లో నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తెలంగాణ రూపురేఖలు మారిపోతాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని ఆరోపించారు. ఈ పదేళ్లలో ఆయన కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని విమర్శించారు. దళితబంధులో ప్రజాప్రతినిధులు 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తెలంగాణలో అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ హయాంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా 80 కోట్లమందికి ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నామన్నారు. కుటుంబ పాలన నుంచి పలు రాష్ట్రాలకు విముక్తి కల్పించామన్నారు. అదే మాదిరి ఇక్కడ కూడా కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణకు రెయిన్ అలర్ట్

వాతావరణశాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రంలో నేటి నుంచి 3 రోజుల పాటు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు చోట్ల వర్షాలు పడతాయని చెప్పింది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పిన వాతావరణ శాఖ అధికారులు.. ఒకటి రెండు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం కూడా ఉందని తెలిపారు. హైదరాబాద్‌లోనూ వచ్చే 3 రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. పగటి ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదు.. రాత్రి కూడా చలి తీవ్రత తక్కువగానే ఉంటుందని అన్నారు. ప్రస్తుతానికి నేటి నుంచి ఈనెల 26 వరకు చెదురుమొదురుగా వర్షాలు ఉంటాయని భారీ వర్షాలకు మాత్రం ఆస్కారం లేదని చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో ఏపీలోనూ వర్షాలు కురుస్తాయన్నారు. నేడు శ్రీ సత్యసాయి, చిత్తూరు, కృష్ణా, బాపట్ల, అనంతపురం, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణకేంద్రం అధికారులు తెలిపారు. అల్లూరి సీతారామ రాజు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు.

# జలజగడం

మొదటిపేజీ తరువాయి..
విద్యుత్ కేంద్రాల్లో 100 శాతం ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 34 విడుదల చేసింది. మొదట ఈ జీవోపై రైతులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఏపీ పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 34 తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపిస్తోంది. సాగునీటికి ఉపయోగించాల్సిన నీటిని విద్యుత్ ఉత్పత్తికి వియోగిస్తున్నారని ప్రభుత్వం చెబుతోంది. అలా చేయడం ద్వారా నీరు వృథాగా సముద్రం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. తాగు, సాగు నీటి జలాలు దక్కకుండా ప్రజల హక్కును హరిస్తోందని.. కృష్ణా జలాల పంపిణీ అవార్డును తెలంగాణ ఉల్లంఘిస్తోంది. విభజన చట్టాన్ని కూడా తెలంగాణ ఉల్లంఘిస్తోందని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలిపింది. నీటి లభ్యత తక్కువగా ఉన్నా కూడా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ.. ఏపీ ప్రజాలకు తీవ్ర నష్టం చేకూరుస్తోందని పిటిషన్‌లో తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ చర్యలు రాజ్యాంగ విరుద్ధమని, ఏపీ ప్రజల జీవించే హక్కు హరించటమేనని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయాలను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను కృష్ణా నది యాజమాన్య బోర్డు అమలు చేయడం లేదని ఫిర్యాదు చేసింది. దీనిపై తదుపరి విచారణలో సుప్రీంకోర్టు నిర్ణయం కీలకం కానుంది. మరో వైపు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కేంద్రం అక్టోబరు 6న జారీ చేసిన విధివిధానాలపై కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరపనుంది. కేంద్రం ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసు ఈ నెల 29న విచారణకు రానున్నందున అంతవరకూ ట్రైబ్యునల్ విచారణను వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ఇదివరకు చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు అంగీకరించలేదు. దాంతో ఈనెల 22, 23వ తేదీల్లో కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరగనుంది.

### కాళేశ్వరంపై ఇష్టం వచ్చినట్టు
# మాట్లాడటం సరికాదు

**కాళేశ్వరం ప్రాజెక్టులో 3 బ్యారేజీలు ఉన్నాయన్న కేటీఆర్**
**కాంగ్రెస్ వస్తే దళారీ వ్యవస్థ వస్తుందని వ్యాఖ్య**
**తలసరి ఆదాయంలో తెలంగాణ తొలి స్థానంలో ఉందని కేటీఆర్ వెల్లడి**

తెలంగాణ వీణ, హైదరాబాద్ :కాళేశ్వరం ప్రాజెక్టుపై విపక్షాలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రాజెక్టులన్నాక చిన్నచిన్న లోపాలు ఉండటం సహజమని అన్నారు. కాళేశ్వరం అంటే కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదని... అందులో 3 బ్యారేజీలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందుతోందని తెలిపారు. ప్రజలపై ఒక్క రూపాయి అదనపు భారం పడకుండా... లక్ష్మీ బ్యారేజ్ మరమ్మతు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణి తీసేస్తారని... మళ్లీ దళారీ వ్యవస్థను తీసుకొస్తారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్యను అందిస్తామని చెప్పారు. జీఎస్డీపీ అత్యంత వేగంగా పెరుగుతున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. తాగునీటి కోసం మిషన్ భగీరథకు రూ. 37 వేల కోట్లను ఖర్చు చేశామని... నీటి ప్రాజెక్టుల కోసం రూ. 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.



# స్నేహం, రాజకీయం వేరు

మొదటిపేజీ తరువాయి..
ఆయన తెలంగాణ అవినీతిమయమైందని అన్నారు. తెలంగాణ రూపు రేఖలు మారాలంటే బీజేపీ- జనసేన కూటమని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ రేవంత్ రెడ్డితో తనకు మంచి పరిచయాలున్నాయని... స్నేహం వేరు, రాజకీయం వేరని చెప్పారు. తాను బీఆర్ఎస్ పార్టీని డైరెక్ట్‌గా తిట్టకపోవటానికి కారణం ఉందని.. ఏపీలో మాదిరిగా ఎక్కువగా తెలంగాణలో తిరగలేదని అందుకే విమర్శలు చేయటం లేదని అన్నారు. ఏదీ ఏమైనా తెలంగాణలో అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతమైందని.. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి జరగాలనేదే తన ఆకాంక్ష అని చెప్పారు. '2004 నుంచి అవినీతి జరిగింది. వైఎస్ హయంలో జలయజ్ఞం పేరుతో దోపిడీ జరిగింది. గత పాలకులు చేసిన తప్పే మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ చుట్టే అభివృద్ధి జరిగింది. అక్కడ ఎకరం కోట్లలో పలుకుతుంటే.. పల్లెలు మాత్రం అభివృద్ధికి నోచుకోవటం లేదు. మిగతా జిల్లాలో ఉపాధి అవకాశాలు లేవు. తెలంగాణ పల్లె పల్లె అభివృద్ధి కావాలని మేం కోరుకుంటున్నాం. ప్రతి రైతు, మధ్య తరగితి వ్యక్తి బాగుపడాలి. ఇక్కడ కౌలు రైతులను రైతే కాదని చెప్పడం బాధనిపించింది. ధరణి కూడా ఫెయిల్



అయ్యింది. 1200 మంది బలిదానాల మీద తెలంగాణ వచ్చింది. మళ్లీ ఏపీ, కర్ణాటక నుంచి యువకులు వస్తే తెలంగాణకు నష్టం. తెలంగాణ యువత పొట్ట కొట్టం. పేపర్ లీక్ చాలా బాధాకరం. పేపర్ల లీక్‌తో చాలా మంది నష్టపోయారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలి.' అని పవన్ అన్నారు. తెలంగాణకు బీసీని ముఖ్యమంత్రిని చేసిదే బీజేపీ మాత్రమేనని చెప్పారు. మోదీ నేతృత్వంలోనే విద్య, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రావాలని.. డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే అభివృద్ధి జరగుతుందన్నారు. యువత భవిష్యత్తు కోసం జనసేన తెలంగాణలో పోరాటం చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండగా ఉంటానని పవన్ వెల్లడించారు.



# కేసీఆర్ బక్కోడు కాదు బకాసురుడు





తెలంగాణ వీణ, దుబ్బాక : సీఎం కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి కీలక ఆరోపణలు చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తరపున ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి.. కేసీఆర్ మీద తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ బక్కోడు కాద ని బకాసురుడంటూ కామెంట్లు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వత కేసీఆర్ కోసం డబుల్ బెడ్ రూం కట్టిస్తామని.. అది కూడా చంచల్‌గూడా జైల్లో కట్టిస్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక దశ అయిన పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో.. రాజకీయ నేతలు తమ ప్రచారంలో జోరు పెంచారు. ఈ క్రమంలోనే.. ప్రత్యర్థులపై విమర్శలకు పదునుపెట్టారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతూనే ఉన్నాయి. సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి అయిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించిన రేవంత్ రెడ్డి.. కేసీఆర్ మీద ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ బక్కోడు కాదు.. బకాసురుడు ఫామ్ హౌస్ లో పడుకునే కుంభకర్ణుడు" అంటూ విమర్శలు గుప్పించారు. దుబ్బాకకు నిధులు రాకుండా సిద్దిపేటకు తరలించుకుపోవడం మామా, అల్లుళ్లకు అలవాటైందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. దుబ్బాకకు రావాల్సిన నిధులను కేసీఆర్ సిద్దిపేటకు తరలించకుండా చెరుకు ముత్యం రెడ్డి కొట్లాడారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. కేంద్రం నిధులు తెచ్చి దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్నారని చెప్పిన రఘునందన్ రావు.. మూడేళ్లలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. ఈ ప్రాంతానికి 10 వేల కోట్లు తెచ్చి అభివృద్ధి చేసి ఉంటే ఆయనకు ఓటు అడిగే హక్కు ఉండేదన్నారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కొత్త ప్రభాకర్ రెడ్డి పేరులోనే కొత్త ఉంది తప్ప.. ఆయన పాతచింతకాయ పచ్చడే అని రేవంత్ రెడ్డి తెలిపారు. దొరగడీలో కాపలా ఉండే ప్రభాకర్.. ఎందుకు దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేయలేదని ప్రశ్నించారు. ఎందుకు దుబ్బాకకు నిధులు తెప్పించలేదని అడిగారు. ఎందుకు ఈ దుబ్బాకకు పీజీ కాలేజీ తీసుకురాలేదని నిలదీశారు. పదేళ్లుగా ఎంపీగా ఉన్న ప్రభాకర్ రెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేం లేదన్నారు రేవంత్ రెడ్డి. రఘునందన్‌ను, కొత్త ప్రభాకర్ రెడ్డిని చూశారని.. ఇక వాళ్లను చూడాల్సిందేం లేదన్నారు రేవంత్ రెడ్డి. నీతికి, నిజాయితీకి మారుపేరు చెరుకు ముత్యం రెడ్డి అని.. అలాంటి ముత్యం రెడ్డి కొడుకు శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం కట్టించడం ఖాయం.. దోచుకుంది కక్కించడం ఖాయమని రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..
భూమాత తెస్తామంటున్నారు. కాంగ్రెస్ తెచ్చేది భూమాత కాదు.. భూమేత అని కేసీఆర్ ఎద్దేవా చేశారు. ధరణిని తొలగిస్తే మళ్లీ అరాచకమేనని.. ఓటు జాగ్రత్తగా వేయకుంటే పదేళ్లు చేసిన కృషి బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని కేసీఆర్ హెచ్చరించారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మంత్రి అనే గర్వం లేదన్నారు కేసీఆర్. ఆమె తన నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి పని చేశారని, ఇలాంటి ఎమ్మెల్యేను ఇక్కడ ఇప్పటి వరకు చూడలేదు అని కేసీఆర్ ప్రశంసించారు. ఉదయం వర్షం పడ్డా, ఇప్పుడు పడుతూనే ఉన్నా.. మీరు ఇంత మంది వచ్చారంటే సబిత గెలుపు ఖాయమైపోయిందన్నారు కేసీఆర్. రోజు మీతో కలిసి ఉండే వ్యక్తి. సబితకు ఎంత ఓపిక ఉంటదో మీకు తెలుసు. భూదేవికి ఎంత ఓపిక ఉంటదో సబితకు అంత ఓపిక ఉంటుంది. ఆమెకు వేరు వ్యాపకం లేదు. సుదీర్ఘం రాజకీయ అనుభవం ఉంది. వారి పరిధిలో ఉన్న పని వారే మంత్రిగా చేయిస్తరు. వారి పరిధి దాటి ఉంటే పట్టుబట్టి ఆ పని తన దగ్గరకు తీసుకొచ్చి చేయించే దాకా వదిలిపెట్టరు అని కేసీఆర్ తెలిపారు. మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డి





నిరంతరం ప్రజల కోసం తపించే నాయకురాలని తెలిపారు కేసీఆర్. మహేశ్వరంలో రూ.100 కోట్లతో నాలా సమస్యలు పరిష్కరించారని పేర్కొన్నారు. కేవలం సబిత కృషితోనే కందుకూరులో మెడికల్ కళాశాల వచ్చిందన్నారు. ఫాక్స్‌కాన్ పరిశ్రమతో లక్ష మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం సీఎం కేసీఆర్ వికారాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగించారు. రైతులకు 3 గంటలే కరెంటు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని మండిపడ్డారు. వంటలు చేసి పెట్టండి.. మేము వడ్డిస్తామన్న సామెతలా కాంగ్రెస్ తీరుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇంటింటికి తాగు నీరు అందించామని కేసీఆర్ తెలిపారు. రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నందునే సంపద పెరిగిందన్నారు. అధికారంలోకి రాగానే పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చారు. రైతుబంధు పథకాన్ని పుట్టించిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇలాంటి పథకాలతో వ్యవసాయదారులు కుటుంబాలు కళకళలాడుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు.

# ఆ రెండు పార్టీలు తోడు దొంగలు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : మద్యం కేసులో వేరేవారిని అరెస్ట్ చేశారు కానీ... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయలేదని.. కేసీఆర్ కుటుంబం బరితెగించిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి అన్నారు. గురువారం వరంగల్ వెస్ట్ కాంగ్రెస్ నియోజకవర్గం అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరఫున ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరికీ చుక్కలు చూపించే వరంగల్ వాసులను కూడా కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. వరంగల్‌వాసులు కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌ను గద్దె దించాల్సిందే అన్నారు. ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే పరిస్థితికి వచ్చిందని, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు... కేసీఆర్‌కు డబ్బే ముఖ్యమని మండిపడ్డారు. భూ, మైనింగ్ మాఫియాను కేసీఆర్ ప్రోత్సహించారని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో అవినీతి చేశారన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌లో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు రాజకీయ పాఠాలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం సహా వివిధ ప్రాజెక్టుల పేరిట, పేపర్ లీకేజీల పేరిట వేలాది కోట్లు తిన్నారని ఆరోపించారు. బీజేపీ కూడా కేసీఆర్‌ను గెలిపించాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ప్రజలు ఆలోచించి ఓటేయాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ పోరాటాల గడ్డ అని, ఇక్కడి నుంచి మార్పు చూడాలన్నారు. కేసీఆర్ దోపిడీ, అరాచకాలను మార్చే శక్తి ప్రజల వద్ద ఉందన్నారు. సంక్షేమం అంటేనే కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ వాళ్లు సామ దాన భేద, దండోపాయాలను ఉపయోగించి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అవినీతి కేసీఆర్‌పై



చర్యలు తీసుకోకుండా బీజేపీ కాపాడుతోందన్నారు. ఆ రెండు పార్టీలు తోడు దొంగలు అని మండిపడ్డారు.

తెలంగాణ వీణ



# ఆంధ్రప్రదేశ్

## రౌద్రం కవితా పుస్తక ఆవిష్కరణ



తెలంగాణ వీణ, పెద్దపల్లి : పెద్దపల్లి రౌద్రం కవితా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ప్రముఖ విద్యావేత్త ఏసుదాసు సభాధ్యక్షతన జరగగా స్థానిక ప్రెస్ క్లబ్ లో పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ కవిత్వం తెలంగాణ యాస భాషల సాహిత్యంతో ముడి పడి ఉందన్నారు. ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన రౌద్రం పుస్తకాన్ని ఆవిష్కరించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతనియల్, ప్రధానోపాధ్యా యులు ఏసుదాసు, జింక మల్లేశం, రాజయ్య, ప్రముఖ ఉద్యమకారుడు పడాల శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ ఉద్యమకారుడు బండ శ్రీనివాస్, మార్వడి సుదర్శన్, మాల మాదిగ ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రె రవీందర్, ఎక్కిరాల రాజు, హరిబాబు, న్యాయవాది శంకర్ పాల్గొన్నా రు. అనంతరం రచయిత, ప్రొఫెసర్ ఏకు తిరుపతి పలువురు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాక్షరా స్యత, నిరుద్యోగం పేదరికం, ఆర్థిక, అసమానతలు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటు న్నారని ఆవేదన చెందారు. ఖనిజ సంపదలను రక్షించుకొనే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మనం ఏకం కావాలని ఆయన పిలుపుని చ్చారు. సామాజిక సమతుల్యత సాధించాడానికి అందరికీ అభివృద్ధి అవకాశాలను అందించాలనే దృక్పథం తో రౌద్రం రచించినట్లు తెలిపారు.కాలానుగుణంగా సామాజిక మార్పు జరగాలనే సత్యంతో స్నేహపూరిత సహాయాన్ని అందించాల ని కోరుకుంటూ, అందరూ చేయి చేయి కలుపుతూ ఒకరికి ఒకరు వెన్ను తట్టి మానవత్వం తో ఉత్తర తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాన ని కోరారు.



# ప్రచారం చేయనున్న నారా రోహిత్

తెలంగాణ వీణ, తిరుపతి : నారా రోహిత్..టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తమ్ముడు రామ్మూర్తి నాయుడు తనయుడు. అంటే చంద్రబాబు నాయుడుకు కుమారుడి వరుస. సినిమాల్లో నారా రోహిత్ తన టాలెంట్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. రోహిత్ సినిమాలు అంత సూపర్ డూపర్ హిట్ కాకపోయినా ఫ్యామిలీ హీరోగా అందరి మన్నలను అందుకున్నారు. ఇకపోతే నారా వారి కుటుంబం అంటే తెలుగుదేశం కుటుంబం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు రాజకీయాల్లో సైతం దూకుడుగా ఉంటారు నారా రోహిత్. ఏ ఎన్నికలు వచ్చినా టీడీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అంతేకాదు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తానున్నానంటూ ముందుకు వస్తారు. అంతేకాదు తన పెదనాన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుంటారు. అలాగే పెద్దమ్మ నారా భువనేశ్వరి జోలికి ఎవరైనా వస్తే వదిలిపెట్టరు. ఇక సోదరుడు నారా లోకేశ్ ఏ కార్యక్రమం చేసినా లక్ష్మణుడి మాదిరిగా వెన్నంటి నిలుస్తారు. ఇవన్నీ ఒక ఎత్తైతే నిత్యం రాజకీయాలపై అవగాహ న పెంచుకుంటారు నారా రోహిత్. రాజకీయాల్లో ఏం జరుగుతుంది.. ఎలా స్పందించాలనేది రోహిత్‌కు బాగా తెలుసు. అసెంబ్లీలో నారా భువనేశ్వరిపై వైసీపీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణల నేపథ్యంలో రోహిత్ ఘాటుగా స్పందించారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న విషయాన్ని ఈ వికృత క్రీడల వెనుక సూత్రధారి గుర్తుపెట్టుకోవాలంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపోతే జూనియర్ ఎన్టీఆర్ రావాలి రావాలి అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నప్పుడు ఆచి తూచి స్పందించారు. తారక్ ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. పార్టీకి అవసరమైనప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్యపాత్ర పోషిస్తారని వెల్లడిరచి వారిని శాంతింపజేశారు. అలాగే చంద్రబాబు నాయుడుకు జైల్లో అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్యం అందడంలేదన్న అంశంపైనా ఘాటుగా ప్రశ్నించారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపైనా స్పందించిన సంగతి తెలిసిందే. ఇలా కుటుంబంపై మక్కువ.. తెలుగుదేశం పార్టీ అంటే విపరీతమైన అభి



మానంతోపాటు రాష్ట్ర రాజకీయాలపట్ల అవగాహన కలిగిన వ్యక్తి నారా రోహిత్. ఈ నేపథ్యంలో నారా రోహిత్‌ను టీడీపీ త్వరలోనే స్టార్ కాంపైనర్‌గా ప్రకటించబోతుందని పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతుంది.అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు కుటుంబ సభ్యులపై వైసీపీ ఎమ్మెల్యేలు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోనూ నారా రోహిత్ స్పందించారు. అసెంబ్లీ చర్చల్లో కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకొచ్చి అస భ్యంగా మాట్లాడటం క్షమార్హం కాదంటూ ఘాటుగా హెచ్చరించారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తైనట్లు, వైసీపీ వంద తప్పులు పూర్తయ్యాయంటూ మండిపడ్డారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న విషయాన్ని ఈ వికృత క్రీడల వెనుక సూత్రధారి గుర్తుపెట్టుకోవాలని హితువు పలికారు. ప్రతి ఒక్క తెలుగుదేశం సైనికుడు వైసీపీ దుశ్శాసనుల భరతం పడతారని వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని అసభ్య పదజాలంతో దూషించటంగ్భ్రాంతికరమని విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో జూనియర్ ఎన్టీఆర్ రోల్‌పైనా నారా రోహిత్ ఇటీవలే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ డిఫెన్స్‌లో పడిరదని చెప్పుకొచ్చారు. వరుస పరాభవాలతో ఏం చేయాలో తెలియక పుంజుకుంటున్న టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని రోహిత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై అభిమానులు ప్రశ్నించారు. తారక్ పొలిటికల్ ఎంట్రీపై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. తారక్ ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. పార్టీకి అవసరమైనప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్యపాత్ర పోషిస్తారని తెలిపారు. తారక్ సేవలను పార్టీ ఖచ్చితంగా వినియోగించుకుంటుందని అందుకు సమయం సందర్భం రావాలని నారా రోహిత్ వెల్లడిరచారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో నేను సైతం అంటూ నారా రోహిత్ వారికి మద్దతు తెలిపారు.‘విశాఖ ఉక్కు ఆంధ్రుడి హక్కు’ అని నినదిద్దామని ఆంధ్రులకు పిలుపునిచ్చారు నారా రోహిత్. త్యాగాల కొలిమి నుంచి ఉద్భవించిన విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపనకు.. ఆంధ్రులు 22వేల ఎకరాలు రాసిచ్చారని...64 గ్రామాలను ఆనందంగా ఇచ్చేశారని.. 32 మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగారం ఉనికే ప్రమాదంలో పడుతోందని.. ‘ఆంధ్రుడా మేలుకో’ అంటూ పిలుపునిచ్చారు. 60వ దశాబ్ధంలో పోరాడి సాధించుకున్న పరిశ్రమ, 21వ శతాబ్ధంలో ప్రమాదంలో పడటం బాధ కలిగించే విషయమన్నారు. 50ఏళ్లకు పైబడిగా కార్మికులు తమ శ్రమ, శ్వేదంతో అభివృద్ధి చేసిన కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయడమే మనం సాధించిన అభివృద్ధా? అని నారా రోహిత్ ప్రశ్నించారు.రాజమహేంద్రవరం సెంట్ర ల్ జైలులో తన పెదనాన్న నారా చంద్రబాబు నాయుడు అనారోగ్యంపై నారా రోహిత్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేక భౌతికంగా వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబు పట్ల జగన్ సర్కా ర్ వ్యవహరిస్తున్న తీరు అమానుషం అన్నారు. తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన చంద్రబాబును అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జైల్లో నిర్బంధించారని ఆరోపించారు. చంద్రబాబు జైలులో డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని... తక్షణ వైద్యం అందించాలని వైద్యులు చెప్తున్నా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని చూస్తే వారి రాక్షస పోకడలు స్పష్టంగా ప్రజలకు అర్థమవుతున్నాయి అని మండిపడ్డారు.చంద్రబాబు ప్రజల సంపద... ఆయన్ను ప్రజలే రక్షించుకుంటారని చెప్పుకొచ్చారు. మహోన్నత స్థాయి కలిగిన వ్యక్తి ని ఇబ్బందులకు గురి చేస్తే సమాజం క్షమించదన్న విషయం గుర్తుంచుకోవాలి అని సూచించారు. ఇప్పటికైనా కక్షలు, కార్పణ్యాలు వీడి మనుషుల్లా వ్యవహరించి చంద్రబాబుకు అవసరమైన వైద్యం అందించాలని ఓ ప్రకటనలో హీరో నారా రోహిత్ డిమాండ్ చేశారు.

## నవ దంపతుల ఆత్మహత్య

తెలంగాణ వీణ, సత్యసాయి శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం గంగంపల్లిలో నవ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న రెండు నెలల్లోనే తోటలో ఉరి వేసుకొని నవ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. గంగంపల్లి గ్రామానికి చెందిన దాదా (30)అనే యువకుడు జోత్స్న (26) అని యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. పెద్దలు ఒప్పుకోక పోవడంతో రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువు కుటుంబ సభ్యులు ఒప్పించి దాదా ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఇద్దరూ కలిసి తోటకు వెళ్ళొస్తామని అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వెళ్లిన వారు ఎంతసేపటికి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అంతలోనే ఇద్దరు చెట్టుకు వేలాడుతుండడం చూసి గ్రామస్తులకు తెలిపారు. నవ వధువుల ఆత్మహత్య చూసి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను మార్చురీ నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించికేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కొనాంకి లో ముగ్గురి హత్య





తెలంగాణ వీణ, పల్నాడు: పిడుగురాళ్ల మండలం లోని, కొనాంకి గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడిరది. ఒకే ఇంటిలో ముగ్గురు హత్యకు గురికావడంతో గ్రామస్థులు నివ్వెరపోయారు. స్థానికంగా వుంటున్న అనంత సాంబశివరావు, ఆదిలక్ష్మీ దంపతల కుమారుడు నరేష్ ముగ్గురుని నరేష్ భార్య మాధురి బంధువులు కత్తితో నరికి హతమార్చారు. నరేష్ దంపతుల మధ్యల గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మాయి తరపున ఆమె తండ్రి, అన్న వచ్చి, నరేష్ , అతని తల్లిదండ్రులతో గొడవ పడ్డారు. ఘర్షణ ముదిరి కత్తితో దాడి చేసారు. , దాంతో నరేష్, అతడి తల్లి దండ్రి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన తరువాత మాధురితండ్రి దోమా సుబ్బారావు, అన్న శ్రీనివాస్ రావు, మాధురి ముగ్గురు పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. పిడుగురాళ్ల పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# దేవినేని ఉమా ఆరోపణలపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పందన

**నువ్వు నేను చూసుకుందాం అంటే దేనికైనా రెడీ అంటూ మాస్ వార్నింగ్**

తెలంగాణ వీణ, నందిగామ : దేవినేని ఉమా ఆరోపణలపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పందించారు.నువ్వు నేను చూసుకుందాం అంటే దేనికైనా రెడీ అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నందిగామ మండలం ఐతవరంలో మా సొంత మనిషి గణేష్ మునేరులో నీటిలో మునిగిన ప్రమాదంలో చనిపోతే నేను మా కుటుంబ సభ్యులు ఎంతో బాధపడ్డాం.దీన్ని కూడా రాజకీయం కోసం వాడుకున్నాడు దేవినేని ఉమా.ఆ గోతులు ఇసుక అక్రమ రవాణా కోసం దేవినేని ఉమా హయాంలో తవ్వినవేనని ఆరోపించారు. దివంగత నేత వైఎస్సార్ హయాంలో కోటి ఇటుకల పథకం పెట్టి నిరుపేదలకు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఉచితంగా ఇటుకలు ఇచ్చాను.నేను దేవాలయాలకు, చర్చిలకు, ప్రార్థన మందిరాలకు విరాళాలు ఇస్తా. నీకు చేతనైతే నువ్వు కూడా ఇవ్వు. అసలు నీ దరిద్రపు మొహం ఏనాడైనా ఎవరికైనా విరాళాలు ఇచ్చిందా? దేవినేని ఉమా అనే వాడు మలపత్రాష్టుడు, నికృష్టపు వెదవ. విటీపీఎస్ బూడిద విషయంలో కూడా వీడు అన్నీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు. ఎన్టీటీపీఎస్ బూడిద బయటకు వెళ్ళాలి. విద్యుత్ నిత్యావసరం. కేంద్ర ప్రభుత్వ విధి విధానాల మేరకు బూడిదను బ్రిక్స్, సిమెంట్ కంపెనీలకు, జాతీయ రహదారుల నిర్మాణాలకు తరలిస్తున్నారు. లోకల్ ట్రాన్స్ పోర్టర్ కోయ వెంకట్రావు నా దగ్గరకు వస్తే నేను కూడా వారికి ప్రాధాన్యత ఇవ్వాలని విటీపీఎస్ వారిని కోరాను. దీన్ని కూడా నాకు అపాదించి దుష్ప్రచారం చేస్తున్నాడు దేవినేని ఉమా. పగలు టీడీపీతో రాత్రి వైసీపీతో సంసారం చేస్తాడు దేవినేని ఉమా. డబ్బుల కోసం చీకటి ఒప్పందాలు బాగానే చేస్తాడు. దేవినేని ఉమా చేసేవన్ని లోపాయికారి ఒప్పందాలే. చేసేవన్నీ చేస్తాడు. పైకి మాత్రం ఆరోపణలు చేస్తుంటాడు. వీడంత దగుల్బాజీ మరొకడు లేడని అన్నారు. ఎప్పుడో దశాబ్దాల కాలంనాటి ఇంటిని పడవేసి, వయసు మీద పడుతున్న నా తలిదండ్రుల సౌకర్యార్థం కొత్త ఇంటిని కట్టుకునే



క్రమంలో నేను నా తండ్రి గారు కొంతకాలం స్పిన్నింగ్ మిల్ లో గెస్ట్ హౌస్ దగ్గర ఉన్నారు. ఎప్పుడైనా ఐతవరం సొసైటీలో పనుల కోసం వస్తే ఇల్లు పునర్నిర్మాణంలో ఉంది కాబట్టి సొసైటీలో ఒకటి, రెండు రోజులు వున్నారు. ఇదికూడా నికృష్ట దేవినేని ఉమా రాజకీయాల కోసం నేను మా నాన్న గారిని తరిమేశానని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఉమా గాడి అంత పనికిమాలిన వాడు ఎవడైనా ఉన్నాడా.? నా సోదరులు పత్రికా విలేకరుల సాక్షిగా మీ అందరి ముందు దేవినేని ఉమాకు ఛాలెంజ్ చేస్తున్నా. నేను నా ముగ్గురు అక్కలను తీసుకుని వస్తా. ఉమా సోదరీమణులను కూడా తీసుకొని రమ్మనండి. మీడియా సోదరులే న్యాయ నిర్ణేతలు. మా ముగ్గురి అక్కల ఆస్తులను నేను కొట్టేసినట్లు వాడు దేవినేని ఉమా గాడు చేస్తున్న ప్రచారంలో నిజం ఎంతో బహిరంగంగానే తేల్చుకుందామని అన్నారు. దేవినేని ఉమా తమ్ముడు పిల్లల సొంత ఫంక్షన్ పంచెల బహుకరణకు కూడా వెళ్ళలేదు. కానీ ఆ ఫంక్షన్ కు నేను వెళ్ళాను. వీడు ఉమా గాడు కాలం కలిసి వచ్చి రమణ గారు చనిపోయి ఎమ్మెల్యే అయ్యాడు. కనీసం రమణ గారి కూతురు పెళ్ళి అమెరికాలో జరిగితే కనీసం ఇక్కడ రిసెప్షన్ కూడా ఏర్పాటు చేయలేదు. కనీసం రమణ గారి అభిమానుల కోసమైన సరే ఇక్కడ వారి బిడ్డల ఫంక్షన్ ఏ ఒక్కటి నిర్వహించలేదు. దేవినేని ఉమా తండ్రి చనిపోయిన తరువాత కూడా క్రతువు నిర్వహించిన వాళ్లకు, దినం కార్డులు పంచిన వాళ్లకు, పాలు, పెరుగు బక్కెట్లకు కూడా డబ్బులు ఇవ్వలేని కక్కుర్తి వెధవ. వీడికి సిగ్గు, శరం, చీము నెత్తురు లేదు. నువ్వు ఒకటి మాట్లాడితే నేను వంద మాట్లాడతా. నువ్వేం మాట్లాడకపోతే నేనేం మాట్లాడను. నువ్వు రాజకీయాలు మాట్లాడితే నేను రాజకీయాలే మాట్లాడతా. నువ్వు కుటుంబ వ్యవహారాలు, ఏది బడితే అది, అబద్ధాలు మాట్లాడితే ‘అరే నా కొడకా’ నువ్వు ఏమైపోతావో కూడా నాకు తెలియదని అన్నారు.ఇబ్రహీంపట్నం దగ్గర నువ్వు మంత్రిగా ఉన్నపుడు లాంచీ ప్రమాదం జరిగి కృష్ణానదిలో మునిగి ఎంతో మంది చనిపోతే నువ్వేం చేసావురా దేవినేని ఉమా..? దీనికి నువ్వు సమాధానం చెప్పు..? వీడు అడిగే బోడి ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాలంట..? కొటికలపూడికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తికి ఎన్నికల అప్పుడు డబ్బులు తీసుకుని దేవినేని ఉమా మోసం చేశాడు. కోట వీరబాబు, మాగంటి బాబు పేరుతో ఎన్నికల సమయంలో వారి ఖాతాల్లో కోట్లాది రూపాయల డబ్బులు వేసి తెల్లవారేసరికి డ్రా చేసింది నిజమా కాదా? ఆ ఒక్కరోజే డబ్బులు ఎందుకు వచ్చి, ఆ ఒక్కరోజే ఎందుకు డ్రా చేశారు. దీనికి సమాధానం చెప్పమని నిలదీసారు.

## వైసీపీ ప్రభుత్వంలో అవినీతిపై హైకోర్టు విచారణ

**తదుపరి విచారణ డిసెంబర్ 14కు వాయిదా**





తెలంగాణ వీణ, అమరావతి : వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరపాలని కోరుతూ నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం విచారణ జరిగింది. ఇరువైపు వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి తదుపరి విచారణ డిసెంబర్ 14కు వాయిదా వేశారు. ప్రభుత్వం తరుపున ఏజీ శ్రీరామ్ సుబ్రహ్మణ్యం వాదనలు వినిపించారు. ప్రజా ప్రయోజనం లేకుండానే పర్సనల్ ఇంటెన్షన్‌తో పిటిషన్ వేశారని, అసలు ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వాదించారు. పిటిషన్ వేసిన తర్వాత కూడా ‘ప్రభుత్వ అవినీతి’ అంటూ మీడియాలో రఘురామకృష్ణంరాజు మాట్లాడారని అభ్యంతరం వ్యక్తం చేశారు.రఘురామ కృష్ణంరాజు తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు వాదనలు వినిపించారు. పిటిషన్ దాఖలు చేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని ఆరోపించారు. అయితే మధ్యలో అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుంటూ పిల్‌పై విచారణ అర్హత లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ అర్హత ఉందని మురళీధర్ రావు వాదనలు వినిపించారు. దీంతో పిటిషన్‌పై విచారణ చేపడతామని హైకోర్టు తేల్చి చెప్పింది. అసలు ఇందులో ఉన్నతాధికారులు ఉండటంతో అందరికీ నోటీసులు ఇచ్చి వారి అభిప్రాయాలు తెలుసుకుందామని ధర్మాసనం పేర్కొంది. పిల్‌లో ప్రతి వాదులుగా వున్న 46 మందికి నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణ ఈ మేరకు వాయిదా వేసింది.

# టీటీడీ ఆధ్వర్యంలో మరిన్ని భక్తి చైతన్య కార్యక్రమాలు

**శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభం**
**టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**

తెలంగాణ వీణ, తిరుమల, : లోక కళ్యాణార్థం భవిష్యత్తులో టీటీడీ మరిన్ని భక్తి చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అలిపిరి సమీపంలోని సప్త గో ప్రదక్షిణ మందిరంలో గురువారం ఉదయం శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తరతరాలుగా సనాతన హైందవ సంస్కృతిలో హోమానికి విశేష ప్రాధాన్యత ఉందన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీవారి పాదపద్మముల వద్ద ఈ హోమ కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల కోరికలను భగవంతునికి చేర్చే ఒక బృహత్తర కార్యక్రమానికి టీటీడీ శ్రీకారం చుట్టిందన్నారు. ఎంతో ఖర్చు, శ్రమ తో కూడిన హోమ కార్యక్రమాన్ని భక్తుల కోసం తక్కువ ఖర్చుతో ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 9 నుండి 11 గంటల వరకు ఈ హోమ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.సప్త గో ప్రదక్షిణ మందిరం నందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హోమ వేదిక వద్ద ప్రతిరోజు 100 మంది గృహస్తులు పాల్గొనేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఆన్లైన్లో డిసెంబర్ 31వ తేదీ వరకు హోమం టికెట్లు బుక్ అయ్యాయని తెలిపారు. భక్తులు వర్చువల్ గా కూడా ఈ హోమ కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు. దాత సహకారంతో త్వరలో దాదాపు 500 మంది గృహస్తులు కూర్చుని ఈ హోమ కార్యక్రమంలో పాల్గొనేలా వేదికను నిర్మించనున్నట్లు చైర్మన్ తెలిపారు.భక్తులకు సులభతరంగా శ్రీవారి దర్శనం కల్పించడంతో పాటు, భక్తుల చెంతకు భగవంతుణ్ణి తీసుకువెళ్లాలనే సంకల్పంతో టీటీడీ శ్రీనివాస కళ్యాణాలు, వైభవోత్సవాలు, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్, భజన బృందాల ఏర్పాటు, అన్నమాచార్య సంకీర్తనలు భక్త లోకానికి అందించడం, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం స్థాపన లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చైర్మన్ వివరించారు.ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ, భగవంతుని ఆరాధించే అనేక పద్ధతుల్లో హోమ కార్యక్రమం అత్యంత ప్రాసస్త్యమైందని తెలిపారు. హోమం చేయడం, గానం చేయడం ద్వారా భగవంతుని త్వరగా చేరుకోవచ్చన్నారు.

**శోభాయ మానంగా శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ ప్రారంభోత్సవ ఊరేగింపు :**
**స్వీ వేద విశ్వవిద్యాలయం నుండి**



గురువారం ఉదయం 7 గంటలకుశ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంప్రారంభోత్సవ ఊరేగింపు నిర్వహించారు. టీటీడీ చైర్మన్ కరుణాకర రెడ్డి , ఈవో. ఎవి ధర్మారెడ్డి పాల్గొన్నారు.వేద విద్యార్థు లు, అధ్యాపకులు, భజన మండళ్ల కళాకారులు ఊరేగింపుగా సప్తగో ప్రదక్షిణ మందిరంకు చేరుకున్నారు.ఈ హోమ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి రోజా , మేయర్ డాక్టర్ శిరీష, టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు తిప్పే స్వామి, సుబ్బరాజు, దేశ పాండే , యనాదయ్య, సతీష్ కుమార్, శేఖర్ రెడ్డి , జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం దంపతులు, మున్సిపల్ కమిషనర్ హరిత, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజి, సివిఎస్వో నరసింహ కిషోర్, మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ భూమన అభినయరెడ్డి దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చేసేవారినే గెలిపించండి - కేటీఆర్

**మల్లాపూర్ ఈసీఐఎల్ రోడ్ షోలో మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

తెలంగాణవీణ, ఉప్పల్ ; ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ ఏఎస్ రావు నగర్ డివిజన్ ఈసీఎల్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ గారి రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు గారు ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి గారు, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి గారు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు గారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ 9 సంవత్సరాల నుండి అభివృద్ధి పథంలో ముందుంది అన్నారు ఉప్పల్లో పారిశ్రామిక వాడల్లో నిరంతరం 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని రామో రాబోయే రోజుల్లో మరింత పారిశ్రామిక అభివృద్ధిని చేపడతామని, 57 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే పారిశ్రామిక వాడల్లో ఐదు గంటల కరెంటు కోత కోసి అటు పారిశ్రామికవేత్తలకు ఇటు కార్మికులకు కడుపుతో మిగిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటేసేది అని ఆయన గుర్తు చేశారు ఉప్పల్ నియోజకవర్గం ముఖ్యంగా మూడు పనులు మూసి ప్రక్షాళన చేసి దానిపై వంతెన నిర్మించుకోవడం ఉప్పల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం 20 కోట్ల రూపాయలు మన ప్రభుత్వం ఏర్పడగానే వాటిని పనులు ప్రారంభించడం హబ్సిగూడ నుండి మల్లాపూర్ ఈసిఎల్ మీదుగా మెట్రో రైల్ ని నిర్మించుకోవడం మనం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఆడబిడ్డకి 18 సంవత్సరాలు నిడంగానే సౌభాగ్య లక్ష్మి కింద మూడు వేల రూపాయలు ఇవ్వడం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయడం కెసిఆర్ బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి 5 లక్షల నుండి 15 లక్షల వరకు భీమా ప్రకటించడం ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది కాబట్టి మీ యొక్క అమూల్యమైన ఓటును 30వ తేదీ నవంబర్ నాడు మన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులు ఉద్యమకారులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా లయన్ సురేష్ కుమార్ మండా జన్మదిన వేడుకలు



తెలంగాణవీణ, ఉప్పల్: ప్రముఖ వ్యాపార వేత్త,లయన్ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లయన్ బొజ్జ రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు కమలా నగర్ అసోసియేషన్ సభ్యులు, మరియు సంఘసేవకులు పలువురు వక్తలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి,లయన్స్ జిల్లా గవర్నర్ కట్టంగూర్ హరీష్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, ఇన్నా రెడ్డి కేసరి నరసింహా రెడ్డి,కార్పొరేటర్ శిరీష సోమశేఖర రెడ్డి,మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, లయన్ ఏ వి ఆర్ దత్తు, నాగన్న, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్ యాదవ్,రవికుమార్ యాదవ్,ఎం ఎన్ చారి, బూడిద జనార్దన్, కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, సంఘసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి శ్రీగణేష్ మద్దతుగా జంపన ప్రచారం..

తెలంగాణవీణ, కంటోన్మెంట్ ; కమలం గుర్తుకు ఓటు వేసి కంటోన్మెంట్ అభివృద్ధి కి పాటు పడే బి జె పి అభ్యర్థి శ్రీ గణేష్ ను గెలిపించు కోబాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంటోన్మెంట్ ఒకటవ వార్డు పరిధిలోని సౌజన్య కాలనీ, పద్మావతి కాలనీ, మాలని కాలనీ న్యూ సిటీ కాలనీ తదితర ప్రాంతంలో గురువారం స్థానిక బిజెపి నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బిజెపి కర పత్రాలను అందజేశారు. బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత ఫౌండేషన్ ద్వారా వివిధ సేవ కార్య క్రమాలు నిర్వహించాడు. మంచి మనసున్న నేత శ్రీ గణేష్ అని అన్నారు. ఒక్కసారి శ్రీ గణేష్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్య క్రమంలో బొట్టు శంకర్,అల్లం నరేందర్, రాయల కుమార్, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, జయపాల్, రాకేష్, వెంకట చారి, అకిం, కిషన్ తదితరుల పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గాలితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ ఖాయం: వి.ఎస్.బోస్





తెలంగాణ వీణ, కాప్రా; కాంగ్రెస్ గాలితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ ఖాయమని, ఆరు హామీల ద్వారా సంక్షేమాన్ని రెట్టింపు చేస్తున్న కాంగ్రెస్ కు ఓటేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ లోని బాబా నగర్, దుర్గ నగర్, నాచారం, ఎర్రకుంట కాలనీలలో కరపత్రాలను ఓటర్లకు పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఆచరణకు సాధ్యం కాని హామీలను అమలు చేస్తామని గద్దెనెక్కిన బీఆర్ఎస్ ఆ హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడ్డారని, ప్రధానంగా ఉపాధి హామీ పథకాల అమలులో జాప్యం చేశారని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణలో అలసత్వం వహించారని వారు విమర్శించారు. కేవలం ఒక్క నాచారం పరిధిలోని పారిశ్రామిక వాడల్లో వందలాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీని కారణంగా వేలాదిమంది కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు తమ ఉపాధి అవకాశాలను కోల్పోయినా బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎటువంటి కనువిప్పు,జాలీ లేదని ధ్వజమెత్తారు.కర్షకుల ఆర్తనాదాలు పట్టింపు లేకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలించే విధానాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరించి, అమలు చేసారని స్పష్టం చేశారు. నాచారం డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పరిశ్రమ ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. అందుకే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ప్రాంతానికి వచ్చే బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని అయన పిలుపునిచ్చారు.ఈ నిరంకుశ విధానాల కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ గాలితో బీఆర్ఎస్ ఖాళీ అవుతున్నదని, సీపీఐ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి విజయంలో తోడుగా ఉంటూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టంచేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కృపాకర్, రజిని,లలిత, శోభ,యాకమ్మ,గిరిజ, గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలను గౌరవించాలి







**: అందుకే తమ విధానాల పట్ల ప్రజల్లో అభిమానం : పద్మారావు గౌడ్**

తెలంగాణవీణ, సికింద్రాబాద్ : తెలంగాణా రాష్ట్రంలో తమ సికింద్రాబాద్ నియోజకవర్గం వివిధ కులాలు, మతాల ప్రజల సహజీవనానికి దర్పణంగా నిలుస్తుందని, అందరినీ అక్కున చేర్చుకొని ఆదరించే తమ స్ విధానాల పట్ల ప్రజల్లో అభిమానం పెరుగుతోందని, సికింద్రాబాద్ లో తాము అన్ని వర్గాల ప్రజలతో సాన్నిహితం ఏర్పాటుచేసుకొని నిరంతరం సేవలు అందిస్తున్నామని సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్ లో లాలాపేట ప్రాంతంలో పద్మారావు గౌడ్ గురువారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, నాయకులతో కలిసి ముమ్మరంగా పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాం లో అన్ని మతాల పండుగలకు సైతం గుర్తింపు లభిస్తోందని అన్నారు. తమకు ప్రజల్లో నానాటికీ ఆదరణ పెరుగుతోందని, అయినప్పటికీ నిత్యం ప్రజల పట్ల అంకితభావాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. లాలాపేటలో కోట్ల రూపాయల ఖర్చుతో తాము చేపట్టిన పనులు కళ్ళెదుటే ఉన్నాయని అన్నారు. రోడ్డు విస్తరణ పూర్తయ్యిందని, కల్వర్టు విస్తరణ వాల్ల వర్షాకాల ఇబ్బందులు తప్పాయని, అంతర్జాతీయ ప్రమాణాల స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పూర్తవుతోందని, అధునాతన హంగుల ఫంక్షన్ హాల్ నిర్మాణం తుది దశలో ఉందని అన్నారు. మంచి నీటి సరఫరా, సివరేజి సమస్యలతో పాటు విద్యుత్ సరఫరా నాణ్యతా లోపాల సమస్యలు పరిష్కరించామని తెలిపారు. లాలాపేట, రాం థియేటర్, లేబర్ అడ్డా, భజన సమాజం, వివేకానంద విగ్రహం, విద్యా మందిర్ స్కూల్, ఆర్య నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పద్మారావు గౌడ్ కు స్థానికులు అడుగడుగునా స్వాగతం పలికారు. బీ.ఆర్.ఎస్ లో చేరిన తెదేపా డివిజన్ అధ్యక్షుడుసితాఫలమండీ డివిజన్ తెదేపా అధ్యక్షుడు జీ వీ కృష్ణ నేతృత్వంలో తెదేపా కార్యకర్తలు గురువారం బీ ఆర్ ఎస్ లో చేరారు. లాలాపేట ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో నిలిచిన పద్మారావు గౌడ్ ను జీ వీ కృష్ణ నేతృత్వం లోని బృందం కలిసి బీ ఆర్ ఎస్ లో బేషరతుగా చేరేందుకు సిద్ధపడింది. వారిని సాదరంగా ఆహ్వానించిన పద్మారావు గౌడ్ పార్టీ ఖండువాలు కప్పి ఆహ్వానించారు.

## బీజేపీ వినూత్న ప్రచారం





తెలంగాణవీణ, మల్కాజిగిరి ; బీజేపీ అభ్యర్థి ఎన్. రామచంద్రరావును గెలింపించాలని కోరుతూ వినూత్నంగా మహిళా నాయకురాలు యమునా పాఠక్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. పవిత్ర కార్తీక మాసాన్న పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చ అధికార ప్రతినిధి, సైకాలజిస్ట్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, యమునా పాఠక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలువురి మహిళ మాతృమూర్తులకు పసుపు బొట్టు తాంబూలాలతో సత్కరించి, కలిసి అల్పాహారం చేసి రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎన్ రామచంద్ర రావు ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలుచ కాలనీవాసులతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా బలంతోనే ముందుకు వెళ్తున్నాననీ, ప్రతి ఒక్కరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా యమునా పాఠక్ మాట్లాడుతూ మల్కాజ్గిరి లో అధిక సంఖ్యలో ఉన్న మహిళలు యువత సమర్థవంతమైన భాజాపా నాయకత్వాన్ని ప్రోత్సహించాలనీ అలా ప్రొత్సహించినప్పుడే స్వచ్ఛ రాజకీయాల వైపు అడుగులు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో మన ద్వీపం వాట్సప్ వ్యవస్థాపకులు పి.విజయలక్ష్మి,అడ్వకేట్ పార్వతి, కె.నరసింహారావు,చంద్రమౌళి,ఆధ్యాత్మిక గురువులు వాణి, ఉమా, బాలాజీ, రాఘవ, అరుణ లు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో...**

ఎన్నికల ప్రచారంలో బాగంగా నేరేడ్ మెట్ బాలంజనేయ స్వామి ఆలయంలో పార్టీ అభ్యర్థి రామచంద్ర రావు స్వామి వారిని దర్శించుకుని కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బాలలింగం, గుడి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థిని బారీ మెజార్టీలో గెలిపించాలని కోరుతూ తమిళనాడు బీజేపీ అధ్యక్షులు అన్నామలై రోడ్ షో నిర్వహించారు. లోతుకుంట నుంచి అల్వాల్ వరకు రోడ్ షోలో పాల్గొని ప్రజలకు అభివాదంచేస్తూ బీజేపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాడటం ఖాయమనీ దీమా వ్యక్తం చేశారు.



# రోజా న్యాయపోరాటం

విజయవాడ, తెలంగాణ వీణ, ఏపీ మంత్రి ఆర్కే రోజా న్యాయపోరాటానికి దిగారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్న నాయకులు, జర్నలిస్టులపై ఏకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ రోజా న్యాయపోరాటానికి దిగడం విశేషం. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, నగిరి టిడిపి ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్, మరో ఎల్లో మీడియా జర్నలిస్టుపై నగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.కొద్దిరోజుల కిందట మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి మంత్రి రోజాపై వ్యక్తిగత కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే.ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారి తీసాయి.పలువురు రాజకీయ,సినీ ప్రముఖుల సైతం స్పందించారు. ఏపీ పోలీసుల స్పందించి బండారు సత్యనారాయణమూర్తి పై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అయితే అప్పట్లో బండారు సత్యనారాయణమూర్తికి బెయిల్ లభించింది. ఆ సందర్భంలో మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయపోరాటం చేస్తానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఏకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం విశేషం.మంత్రి రోజాపై బండారు సత్యనారాయణమూర్తి అనుచిత వ్యాఖ్యలు చేశారు.దానిని బలపరుస్తూ ఇల్లు మీడియా జర్నలిస్టు సైతం అదే రకమైన కామెంట్స్ చేయడం అప్పట్లో పెను దుమారానికి దారితీసింది. ఒక పద్ధతి ప్రకారం రోజాను నియంత్రించడానికి వ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు అప్పట్లో కామెంట్స్ వినిపించాయి. అందుకే తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కోర్టుకీడ్చి.. చట్ట ప్రకారం శిక్ష పడే వరకు విశ్రమించనని రోజా హెచ్చరించారు. అందుకు తగ్గట్టుగానే న్యాయస్థానాన్ని ఆశ్రయించి.. తనపై కామెంట్స్ చేసే వారికి గట్టి హెచ్చరికలే పంపారు.రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగిరిలోని కోర్టులో క్రిమినల్ డెఫిమేషన్ పిటిషన్ వేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచారని.. పరువుకు భంగం కలిగేలా మాట్లాడరని పిటిషన్లు పేర్కొన్నారు. కోర్టు ఈ పిటిషన్ విచారణకు స్వీకరించింది. అయితే కేవలం ముగ్గురిపైనేఆమె పిటిషన్ దాఖలు చేయడం విశేషం.అయితే ఇదే సమయంలో రోజా రాజకీయ ప్రత్యర్థులపై చేసిన విమర్శల మాటేమిటి అన్న ప్రశ్న టిడిపి, జనసేన శ్రేణుల నుంచి వ్యక్తమవుతోంది.చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పై చాలా రకాల వ్యాఖ్యలు చేశారని.. వాటి మాటేమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే రోజా పరువు నష్టం దావా పిటీషన్ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

**ఈ నెల 26 వరకు రాష్ట్రంలో వానలుడీఆర్ఎఫ్, మున్సిపల్ సిబ్బందిని**

## అప్రమత్తం చేసిన జీహెచ్ఎంసీ అధికారులు

హైదరాబాద్ నవంబర్23హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గురువారం ఉదయం నుంచి నగరంలో ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉన్నది. దీంతో అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తున్నాయి. కర్మన్‌ఘాట్, చంపాపేట్, సంతోష్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక, పాతబస్తీ, జియాగూడ, మెహదీపట్నం, అమీర్‌పేట, ఎస్సానగర్, కూకట్‌పల్లి, బేగంపేట , సికింద్రాబాద్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో వర్షం కురుస్తున్నది. పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి.కాగా, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తారు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. గురువారం నుంచి ఈ నెల 26 వరకు వానలు కురుస్తాయని పేర్కొంది. ఈనేపథ్యంలో డీఆర్ఎఫ్, మున్సిపల్ సిబ్బందిని జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. ఇక బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వల్ల రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత

తెలంగాణ వీణ,సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ఎం ఫాతిమా బీవి 96 ఏండ్ల వయసులో గురువారం తుదిశ్వాస విడిచారు. అత్యున్నత న్యాయవ్యవస్థలో ఉన్నత స్థానానికి ఎదిగిన తొలి ముస్లిం మహిళగా కూడా ఆమె అరుదైన ఘనత సాధించారు. ఫాతిమా బీవి సుప్రీంకోర్టులో తొలి మహిళా జడ్జిగా 1992, ఏప్రిల్ 29న పదవీ విరమణ పొందే వరకూ కొనసాగారు.రిటైరైన తర్వాత ఆమె జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు. ఆపై తమిళనాడు గవర్నర్‌గానూ ఫాతిమా బీవి సేవలందించారు. ఇక సుప్రీం కోర్టు 71 ఏండ్ల ప్రస్థానంలో 1989లో ఫాతిమా బీవీ మొదలుకుని కేవలం ఎనిమిది మంది మహిళలే న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. 1927 ఏప్రిల్ 30న కేరళలో జన్మించిన ఫాతిమా బీవీని న్యాయ విద్య అభ్యసించాలని తండ్రి ప్రోత్సహించారు.1950లో బార్ కౌన్సిల్ పరీక్షలో ఆమె అగ్రస్దానంలో నిలిచి బార్ కౌన్సిల్ గోల్డ్ మెడల్ గెలుచుకున్న తొలి మహిళగా నిలిచారు.ఆపై అంచెలంచలుగా ఎదుగుతూ 1989లో సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా ఎదిగి చరిత్ర సృష్టించారు.



## మేడ్చల్ లో మల్లారెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలి

**కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్... జోరుగా వర్షంలో ప్రచారం**

తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి; రానున్న ఎన్నికల్లో కబ్జాదారుడు బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డికి ప్రజలు ఓటు ద్వార తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పోచారం మున్సిపాలి టీ పరిధిలో నారపల్లి, పోచారం, అన్నోజిగూడలో, యమ్నంపేటలో ప్రచారం నిర్వహించారు. వర్షంని లెక్క చేయకుండా ప్రచారాన్ని మమ్మురంగా కొనసాగించారు. తనతో పాటు ప్రచా రంలో పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు తెలియజేశారు. మోసపూరితమైన వాగ్దానాలతో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చూస్తుందనీ, ఓట్ల కోసం టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొంతం శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అంజన్ గౌడ్, ఎర్ర మాధవి,లతో పాటు పార్టీ నాయకులు , కర్యకర్తలు పాల్గొన్నారు.



# ఓ వైపు క్వాష్.. మరో వైపు బెయిల్ రద్దు

**సుప్రీం కోర్టులో విచారణ**



తెలంగాణ వీణ, న్యూఢల్లీ : ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దుపై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ పై ఈ నెల 24న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. జగన్ అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారని, విచారణ వేగవంతం చేయాలని రఘురామ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఈ పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను రఘురామ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టనుంది.టీడీపీ అధినేత చంద్రబాబు మద్యం, ఇసుక కేసుల్లో హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఇసుక విధానం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ఈ రెండు కేసుల్లో చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలు ముగిశాయి. రాజకీయ కక్షతోనే కేసులు పెట్టారని, సీఐడీ అభియోగాలపై ఆధారాలు లేవని వాదనలు వినిపించారు. చంద్రబాబుపై అభియోగాలు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకోలేదని, 17ఏ నిబంధన వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ఉచిత ఇసుక ఇచ్చారని, దీంతో రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగిందని అనడానికి వీల్లేదన్నారు. ఉచిత ఇసుక విధానం చట్ట విరుద్ధం కాదని వాదనలు వినిపించారు. ఇసుక ధరలు అధికంగా ఉన్న సమయంలో పేదలకు, భవన నిర్మాణ పనులకు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇవ్వాలని ఈ విధానాన్ని అమలుచేసిందని కోర్టుకు తెలిపారు.మద్యం కేసులో సీఐడీ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. పబ్లిక్ సర్వెంట్‌గా ఉన్న చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వాదించారు. మంత్రి మండలి నిర్ణయానికి విరుద్ధంగా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం వచ్చిందని పేర్కొన్నారు. మద్యం విధానంలో అవినీతి జరిగిందని, ఎక్సైజ్ పాలసీని 5 నుంచి 10 శాతానికి ఉద్దేశ పూర్వకంగా మార్చారని సీఐడీ అభియోగించింది. కొంతమందికే లబ్ధి చేకూరేలా మద్యం లైసెన్స్ విధానంలో మార్పులు చేశారని సీఐడీ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మాజీ డీజీపీ అల్లుడు అరెస్ట్

తెలంగాణ వీణ, విజయవాడ : ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ నండూరి సాంబశివరావును ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ట్రాఫిక్ చలాన్ల ద్వారా వసూలు చేసిన డబ్బుల్ని సొంత ఖాతాలకు మళ్లించుకున్నారనే అభియోగాలపై కొమ్మిరెడ్డిని అవినాష్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు.గత కొన్నేళ్లుగా ఏపీలో ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఈ చలాన్ల సొమ్ముల్ని మాజీ డీజీపీ అల్లుడు అవినాష్ తన సొంత ఖాతాకు మళ్లించుకున్నాడు. ఈ వ్యవహారంలో పోలీసు శాఖకు భారీగా ఆదాయానికి గండి పడిరది. కొమ్మిరె డ్డి అవినాష్‌ను ఎట్టకేలకు పోలీ సులు అరెస్టు చేశారు. నిందితుడికి చెందిన చెందిన 16 ఆస్తు లను సీజ్ చేశారు.ట్రాఫిక్ చలాన్ల వ్యవహా రంలో ఉన్న లోపాలపై డీజీపీ అంతర్గత విచారణకు ఆదేశించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై పెనాల్టీలను 'రేజర్ 'పే' అనే పేమెంట్ గేట్‌వే ద్వారా డీజీ ఖాతాకు జమ చేయాల్సి ఉండగా ఒప్పందానికి విరుద్ధంగా నిందితుడు రేజర్ పేకు బదులు రేజర్ పీఈ అనే గేట్‌వే ఖాతాకు మళ్లించాడు.ఇలా ప్రజలు చెల్లించిన పెనాల్టీల సొమ్మును పెద్ద మొత్తంలో దారి మళ్లించారు. గుంటూరు జిల్లా మంగళగిరి పోలీసు స్టేషన్లో ఈ వ్యవహారంపై కేసు నమోదైంది. అవినాష్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశామని గుంటూరు ఐజీ పాలరాజు మీడియాకు వెల్లడిరచారు.2018 నుంచి 2019 జనవరి వరకు రూ.36.58 కోట్ల ఈ చలానా సొమ్మును అవినాష్ తన ఖాతాకు మళ్లించుకున్నట్లు తేలిందని చెప్పారు. ఈ కేసులో ఎ2గా ఉన్న రాజశేఖర్‌ను ఇప్పటికే అరెస్టు చేశామన్నారు. ప్రధాన నిందితుడు అవినాష్ కోసం ప్రత్యేక బృందాలు మూడు రాష్ట్రాల్లో గాలించి అరెస్టు చేశాయని తెలిపారు. ఇకపై ఎన్ఐసి సర్వర్ల ద్వారా పోలీస్ చలాన్ల చెల్లింపులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐజీ వివరించా రు.పోలీసు శాఖను మోసగించి మళ్లించుకు న్న సగ దుతో పాటు మరికొంత సొమ్ము కలిపి రూ.41 కోట్లతో అమెజాన్ క్లౌడ్ సర్వీ సెస్ సర్వర్లను కొనుగోలు చేసి దాని ద్వారా పలు రాష్ట్రా ల్లోని కంపెనీలకు 52 రకాల సేవలు అంది స్తూ వ్యాపారాన్ని విస్తరించుకు న్నారని ఐజీ వివరించారు. నిందితుడికి చెందిన రూ.18 కోట్ల విలువైన 16 ఆస్తులు జప్తు చేశామని, వ బహిరంగ మార్కెట్లో రూ.30 కోట్లకు పైగా ఉంటుందన్నారు.



కుత్బుల్లాపూర్ మైనార్టీ ఇన్చార్జిలుగా అల్వాల్ కు చెందిన గౌస్ ఖాన్, సయ్యద్ ఆరిఫ్ ప్రగతి భవన్ నుండి నియాకమయ్యారు. బిఆర్ఎస్ పార్టీ తమపై నిలిపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో మైనార్టీ వర్గాన్ని జాగృత పరిచేందుకు తమ వంతు కృషి చేస్తామని మైనారిటీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తామని వారు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- బండారి లక్ష్మారెడ్డి**



తెలంగాణవీణ, ఉప్పల్ ; నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఎఎస్ రావు నగర్ డివిజన్ లో పాదయాత్ర నిర్వహించారు. పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ గారు మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శిరీషరెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, పావని రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుమార స్వామి,నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఉప్పల్ ఆర్ ఓ కార్యాలయం**

## ఎదుట స్వతంత్ర అభ్యర్థి నిరసన

తెలంగాణవీణ, ఉప్పాల్ ; నిబంధనల పేరుతో తనను ప్రచారం చేసుకొనివ్వకుండా అధికారులు వేధిస్తున్నారని ఉప్పల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఉప్పల్ జిహెచ్ఎంసి ఆఫీస్) కార్యాలయం వద్ద స్వతంత్ర అభ్యర్థి ఆడెపు గోవర్ధన్ గురువారం ఉదయం నుండి నిరసన దీక్ష చేస్తున్నారు.స్వామి మాలలో ఉన్న ఆయన భిక్ష స్వీకరించకుండా అధికారులు తీరుని నిరసిస్తూ అక్కడ బైఠాయించారు.అయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన ప్రతి ఒక్కరు సమస్యలు ఎదుర్కొంటున్నారని నామినేషన్ వేసే ముందు నియమ నిబంధనలు గురించి చెప్పలేదని, నామినేషన్ వేసిన తర్వాత చెప్పిన కూడా విత్ డ్రా చేసుకునేవాన్ని ఇన్ని రోజులు నా సమయం, నా పని వృధా చేశారని బాధ వెల్లబుచ్చుకుంటున్నాడు.ఇప్పటికైనా తనకు అధికారులు ఎన్నికల నిబంధనలపై క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఘరానా దొంగ అరెస్టులు

జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిపల్నాడుచోరీలకు పాల్పడుతున్న పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం అంచులవారిపాలెం గ్రామానికి చెందిన వేపూరి శరత్ బాబు(25) ని వినుకొండలో అదుపులో తీసుకున్నామని జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. వేపూరి శరత్ బాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలలో చెడు వ్యసనాలకు బానిసై,డబ్బు సంపాదించాలని ఆలోచనతో ఏటీఎంల దొంగతనం,ఆన్లైన్ మనీ ట్రాన్స్లేషన్ దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగతనాలకు పాల్పడుతున్న శరత్ ని అదుపులోకి తీసుకొని చోరీ అయిన 11,19,000 నగదు నుండి అందులో 8,66, 600 రికవరీ చేశాము. శరత్ బాబు మీద మొత్తం19 కేసులు నమోదయ్యాయి. ప్రజలు ఎవరు సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ బారినపడి డబ్బును పోగొట్టుకుంటే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయండని అన్నారు.

## చైనాను వణికిస్తున్న అంతుచిక్కని న్యుమోనియా..

**డేంజర్‌లో స్కూల్ పిల్లలు**



తెలంగాణ వీణ, బీజింగ్ : కరోనా మహమ్మారి విలయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచ దేశాలను కలవరపాటుకు గురిచేసే వార్త ఇది. కరోనా మహమ్మారికి పుట్టినిల్లయిన చైనాలో మరో మహమ్మారి పురుడుపోసుకుంటున్నదన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. చైనాలోని బడుల్లో అంతుచిక్కని నిమోనియా వ్యాధి విజృంభిస్తున్నది. బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని దవాఖానలు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో తాజా పరిస్థితులు మునుపటి కరోనా సంక్షోభాన్ని గుర్తుకు తెస్తున్నాయి. కాగా, మిస్టరీ నిమోనియా వ్యాపిస్తుండటంతో స్కూళ్ల మూసివేత తప్పదని స్థానిక మీడియా వెల్లడిరచింది. బీజింగ్, లియోనింగ్ దవాఖానలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్టు పేర్కొన్నది. బాధిత చిన్నారుల్లో అధిక జ్వరం, ఊపిరితిత్తుల మంట వంటి అసాధారణ లక్షణాలు ఉన్నట్టు తెలిపింది. అయితే ఇతర శ్వాసకోశ వ్యాధుల్లో కనిపించే దగ్గు, ఇతర లక్షణాలు లేవని వివరించింది.కాగా ప్రపంచదేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధులను ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫామ్ ప్రోమెడ్ చైనాలో తాజా నిమోనియా వ్యాప్తి గురించి మంగళవారం బయటపెట్టింది. 2019లో కరోనా వ్యాప్తి గురించి కూడా ఈ సంస్థనే మొదట హెచ్చరించింది. చైనాలో తాజా శ్వాసకోశ వ్యాధి ఎప్పుడు మొదలైందో స్పష్టంగా తెలియదని పేర్కొన్నది. అలాగే పెద్దలు ఈ వ్యాధికి గురయ్యారా లేదా అన్న విషయాన్ని కూడా వెల్లడిరచలేదు. మరో మహమ్మారిగా ఇది మారుతుందా అన్నది ఇప్పుడే చెప్పలేమని వివరించింది.

## శ్రీకాకుళం రోడ్డు ప్రమాదం

**గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి**

తెలంగాణ వీణ, శ్రీకాకుళం : పలాస మండలం కోసంగిపురం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మందస మండలం దేవుపురం గ్రామానికి చెందిన ఎన్ రమేష్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన రమేష్(రాజు) అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు కాశీబుగ్గ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నాడు.



# ‘పారిజాత పర్వం’ టీజర్ లాంచ్



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ ‘పారిజాత పర్వం’. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ లుక్ కి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ‘పారి జాత పర్వం’ కాన్సప్ట్ టీజర్ ని లాంచ్ చేశారు. చైతన్య రావు తన కిడ్నాప్ ప్లాన్‌ని చెప్పడంతో టీజర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. వైవా హర్ష, మాళవిక సతీశన్ అతనిగ్యాంగ్ మెంబర్స్. కిడ్నాప్‌లు చేసే మరో ముఠాకు లీడర్ సునీల్. ‘కిడ్నాప్ ఈజ్ ఏన్ ఆర్ట్’ అని చెప్పడం ఇంట్రస్టింగా వుంది. శ్రద్ధాదాస్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రముఖ తారాగణం టీజర్ ద్వారా పరిచయం చేశారు. సునీల్, హర్ష మధ్య జరిగిన ఫోన్ సంభాషణ టీజర్‌లో హిలేరియస్ గా ఉంది. నటీనటులందరూ అద్భుతంగా చేశారు. రీ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత వినోదాన్ని పెంచింది. కాన్సప్ట్ టీజర్ సినిమాపై మంచి అంచనాలను నెలకొల్పింది. కాన్సప్ట్ టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఈ వేడుకకు నన్ను కిడ్నాప్ చేసి తీసుకొచ్చారు( నవ్వుతూ). అంటే .. ‘కిడ్నాప్ ఈజ్ ఏన్ ఆర్ట్’ అనే చెప్పాలి. నాకు క్రైమ్ లో కామెడీ కనిపిస్తుంటుంది. ఇలాంటి సినిమాలు థియేటర్ లో చూస్తున్నపుడు చాలా సరదాగా వుంటుంది. ‘పారి జాత పర్వం’ టీజర్ నాకు చాలా ఆసక్తికరంగా, ఎక్స యిటింగా అనిపించింది. ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. చైతన్య, హర్ష అంటే నాకు చాలా గౌరవం. వాళ్ళ జర్నీ ఎక్కడినుంచి మొదలైయిందో తెలుసు. వాళ్ళ జర్నీని చాలా మంది ఒక స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. అందుకే వారి పాత్రలని నటనని అంత ఇష్టపడుతున్నారు. చైతన్య అద్భుతమైన నటుడు. తను ఎంచుకుంటున్న పాత్రలు, సినిమాలు చాలా యూనిక్ గా టునాయి. ఈ సినిమా కూడా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నిర్మాతలకు, చిత్ర యూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్. చైతన్య రావు మాట్లాడుతూ.. తరుణ్ నా లక్కీ చార్మ్. కీడాకోలాతో అది ప్రూవ్ అయ్యింది. నేను అతనకి నేను పెద్ద అభిమానిని. తరుణ్ న్యూ ఏజ్ ఫిల్మ్ మేకర్. పారిజాత పర్వం’ కాన్సెప్ట్ టీజర్ తరుణ్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. తరుణ్ బిగ్ థాంక్స్. తను రావడంతో ఒక ధైర్యం వస్తుంది. కీడాకోలా లానే ఈ సినిమా కూడా పెద్ద విజయం సాధిస్తుంది. ఇందులో సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ఇలా అందరి పాత్రలు చాలా బావుంటాయి. ముఖ్యంగా హర్ష పాత్ర మామూలుగా వుండదు. అద్భుతంగా చేశాడు. అలానే సునీల్ అన్న పాత్ర కూడా చాలా బావుటుంది. రీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. టీంలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. ఇంత మంచి టీం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్. చాలా మంచి సినిమా తీశాం. టీజర్ ట్రైలర్ ఇంకా ఆసక్తిక రంగా వుంటాయి. ఇది ఖచ్చితంగా సూపర్ హిట్ అయ్యే సినిమా. ప్రేక్షకులకు నచ్చే అన్ని ఎలిమెంట్స్ ఇందులో వున్నాయి’’ అన్నారు.మాళవిక సతీశన్ మాట్లాడుతూ.. తరుణ్ భాస్కర్ గారికి థాంక్స్. కాన్సెప్ట్ టీజర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. నాపై నమ్మకంతో ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. తప్పకుండా ఈ చిత్రం మీ అందరినీ అలరిస్తుంది’’ అన్నారు. సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ.. తరుణ్ భాస్కర్ అన్న ఫిల్మ్ మేకింగ్ లో నాకు స్ఫూర్తి. ఆయన ఈ టీజర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ‘పారిజాత పర్వం’ చాలా మంచి ఎంటర్ టైనర్. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. ఇందులో కొత్తదనం కనిపస్తుంది. కిడ్నాప్ అనేది బయట క్రైమ్. కానీ మా సినిమాలో అది ఆర్ట్. అది ఎలా అనేది ఈ సినిమా యుఎస్పీ. తప్పకుండా ఈ సినిమా అందరినీ అలరిస్తుంది’’ అన్నారు. రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ.. నిర్మాతలు అభినందనలు. దర్శకుడు సంతోష్ చాలా క్లారిటీ వున్న దర్శకుడు. ఇందులో రెండు చక్కని పాటలు రాశాను. టీజర్ తరుణ్ భాస్కర్ గారు లాంచ్ చేయడం ఆనందంగా వుంది. మేము కూడా కీడాకోలా లాంటి విజయాన్ని అందుకుంటామనే నమ్మకం వుంది. అన్ని ఎలిమెంట్స్ వున్న సినిమా ఇది. తప్పకుండా అందరినీ అలరిస్తుంది’’ అన్నారు. ఈ వేడుకలో హర్ష, మురళీధర్ గౌడ్, శశాంక్ మిగతా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.బాల సరస్వతి కెమరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి రీ సంగీతం అందిస్తున్నారు.

### కామెడీ, యాక్షన్, ఎమోషన్ తో కూడిన పూర్తి కమర్షియల్ చిత్రం

# ‘ఆదికేశవ’: చిత్ర బృందం




అన్ని వర్గాల ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆనందించదగ్గ పక్కా కమర్షియల్ సినిమా వచ్చి చాలా కాలమైంది. ఆ లోటును భర్తీ చేయడం కోసం ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది ‘ఆదికేశవ’. మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం నవంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ప్రచార చిత్రాలు, జి.వి. ప్రకాష్ కుమార్ స్వరపరిచిన పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను పెంచాయి. బుధవారం సాయంత్రం ఈ మూవీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ‘ఆదికేశవ’ విశేషాలను పంచుకోవడంతో పాటు, సినిమా విజయం పట్ల నమ్మకం వ్యక్తం చేసింది. అనంతరం విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు కథానాయకుడు పంజా వైష్ణవ్ తేజ్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి సమాధానమిచ్చారు. కథానాయకుడు పంజా వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, ‘‘ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుంది. కథ విన్నప్పుడే ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదు అనిపించింది. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ అన్నీ బాగుంటాయి. ప్రేక్షకులు ఓ మంచి సినిమా చూశామనే ఆనందంతో థియేటర్ల నుంచి బయటకు వస్తారు. పతాక సన్నివేశాలు బాగుంటాయి. క్లైమాక్స్ ఫైట్ చిత్రీకరణ ఛాలెంజింగ్ గా అనిపించింది. టీం అందరం కష్టపడి పనిచేశాం. యాక్షన్ సన్నివేశాలు కథలో భాగంగానే ఉంటాయి. వాటిని సాధ్యమైనంత మేర సహజంగానే చిత్రీకరించాం. ఫైట్స్ ఎక్కడా ఓవర్ ది బోర్డ్ ఉండవు. కొడితే పదిమంది ఎగిరిపోయే తరహా ఫైట్లు ఉండవు. నా వయసుకి తగ్గట్టుగానే ఫైట్లు ఉంటాయి. అవుట్ పుట్ మా అందరికీ చాలా బాగా నచ్చింది. సినిమా పట్ల టీం అంతా ఎంతో నమ్మకంగా ఉన్నాం. ప్రేక్షకులకు కూడా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాం.’’ అన్నారు.నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, ‘‘ఈ సినిమా విజయం పట్ల చాలా నమ్మకంగా ఉన్నాం. విడుదలకు ముందురోజు సాయంత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు వేయాలని నిర్ణయించుకున్నాం. మొదటి షో తిరుపతిలోని సంధ్య థియేటర్ లో మొదలవుతుంది. ముందు రోజే షోలు వేయాలని నిర్ణయం తీసుకున్నామంటే ఈ సినిమా పట్ల మేము ఎంత నమ్మకంగా ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. రోజురోజుకి ఆదికేశవ సినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. సోషల్ మీడియా రీల్స్ లో కూడా ఈ సినిమా లోని పాటలు మారుమోగిపోతున్నాయి.’’ అన్నారు.

## నాన్ స్టాప్ కామెడీని ఎంజాయ్ చేస్తారు

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం`1గా రూపొందిన చిత్రం ‘సౌండ్ పార్టీ‘. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు సంజయ్ శేరి మీడియా మిత్రులతో ముచ్చటించారు. ’’మాది కామారెడ్డి. చిన్నప్పటి నుంచి సినిమాలు చూస్తూ పెరగడంతో రైటింగ్ పై ఇంట్రెస్ట్ పెరిగింది. పూరి జగన్నాథ్ గారిని ఇన్స్ పైర్ గా తీసుకొని.. డైరెక్టర్ అవ్వాలనుకున్నా. మారుతి, సంపత్ నంది గారి దగ్గర రైటింగ్ డిపార్ట్మెంట్లో వర్క్ చేశా. కామెడీ ఎంటర్టైనర్లు అంటే నాకు ఇష్టం. అలాగే మా ప్రొడ్యూసర్స్ కు కూడా కామెడీ ఎంటర్టైనర్లు చేయడమే ఇష్టం. ఇంతకుముందు చాలా కథలు విన్నా..ఈ కథను బాగా ఎంజాయ్ చేశారు. జయశంకర్ గారి ద్వారా నేను వారికి ఈ కథ వినిపించాను. అలా ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ అయింది. ఇన్నోసెంట్ గా ఉండే ఫాదర్ అండ్ సన్ రిలేషన్స్ పై జరిగే కథ ఇది. ఈ పాత్రలకి సన్నీ, శివన్నారాయణ కరెక్ట్ గా సూట్ అయ్యారు. నా రియల్ లైఫ్ ఇన్సిడెన్స్ నుంచే ఈ కథను రాశాను. దర్శకుడుగా నాకు ఇది తొలి సినిమా అయినా.. ఎక్స్పీరియన్స్ ఆర్టిస్టులు ఉండడంతో వారంతా నాకు చాలా బాగా కోఆపరేట్ చేశారు. హీరోయిన్ కోసం చాలామందిని ఆడిషన్స్ చేసాం కానీ ఎవరు సూట్ అవ్వలేదు. ఇందులో ఈ పాత్రకి టౌన్ అమ్మాయిలా తను కనిపించాలి. హ్రితిక శ్రీనివాస్ ఈ క్యారెక్టర్ కి కరెక్ట్ గా సెట్ అయింది. మేం సెలెక్ట్ చేసిన తర్వాత తను ఆమని మేనకోడలు అని తెలిసింది. శివన్నారాయణ గారిలో మంచి హ్యూమర్ ఉంటుంది. ఆయన ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్ చేసిన సినిమా ఇది. అమృతం సీరియల్ లో ఆయన పాత్ర చూసి ఎలా ఎంజాయ్ చేసామో.. ఇందులో అంతకుమించి ఎంజాయ్ చేస్తారు. ఎలాంటి బూతులు లేకుండా పంచ్ డైలాగులతో.. రెండు గంటలపాటు క్లీన్ కామెడీని ఎంజాయ్ చేస్తారు. క్లైమాక్స్ లో ఎమోషన్స్, సెంటిమెంట్స్ లాంటివి ఏమీ ఉండవు. కథలో నుంచి ఫన్ రావటంతో.. సిచువేషన్ కామెడీని ఆడియన్స్ ను ఆద్యంతం అలరిస్తుంది. లేనిది ఊహించుకుంటే ఎలా ఉంటుందని దానిపైనే అసలు నా కాన్సెప్ట్ వచ్చింది. అందులో భాగంగానే బిట్ కాయిన్ ను తీసుకున్నాం. జయశంకర్ గారు నేను ఇద్దరం ఒకేసారి ఇండస్ట్రీకి వచ్చాం. నన్ను దర్శకుడిగా చేయడానికి ఆయన చేసిన సపోర్టు మరువలేనిది. నిర్మాతలు రవి గారు, మహేంద్ర గారు ఈ ప్రాజెక్టు విషయంలో నాకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి చాలా సపోర్ట్ గా నిలిచారు. సినిమా అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. కచ్చితంగా విజయం సాధిస్తుందని టీమ్ అందరం కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఇక హీరో శివ కార్తికేయన్ గారితో సినిమా చేయాలని నా కోరిక. ఆయన కు నేను అభిమానిని. ఆయనను కలిసి కథ చెప్పడానికి చాలా రకాల ప్రయత్నాలు చేశా. నేను రాంగ్ డైరెక్షన్లో వెళ్తున్నానని తర్వాత తెలిసింది. ఎప్పటికైనా ఆయనతో మంచి సినిమా తీస్తా’’.




### టాలీవుడ్ మన్మధుడు

# తర్వాతే ఎవరైనా..

కొందరు సౌత్ హీరోల రెమ్యునరేషన్ గురించి తెలిస్తే.. ప్రేక్షకులంతా షాక్ అవ్వాల్సిందే. మరి ఆ హీరోల రెమ్యునరేషనే ఈ రేంజ్‌లో ఉంటే.. వారి ఆస్తుల విలువ ఇంకా ఎంత ఉంటుందో అని అభిమానులు అనుకుంటూ ఉంటారు. తాజాగా ఒక మీడియా సంస్థ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం.. సౌత్ ఇండస్ట్రీలోనే అత్యంత ఆస్తిపరుడైన హీరో ఎవరు అనే విషయం బయటపడిరది. సౌత్ ఇండస్ట్రీలోని మెగా సక్సెస్‌ఫుల్ స్టార్స్‌లో అత్యంత ధనవంతుడు, రూ.3 వేల కోట్ల నికర విలువ కలిగిన నటుడెవరో తెలుసా? ఆ సూపర్ స్టార్ నాగార్జున అక్కినేని. అవును... అక్కినేని నాగార్జున సౌత్ ఇండస్ట్రీలో రూ.3 వేల కోట్లకు పైగా నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా, దక్షిణాదిలోనే రిచెస్ట్ హీరోగా నిలిచారు. ప్రకటనలద్వారా కూడా : తెలుగు సినీ పరిశ్రమలో మన్మథుడు అంటే టక్కున చెప్పే పేరు అక్కినేని నాగార్జున అని. హీరోగా, నిర్మాతగా, వ్యాపారవేత్తగా విభిన్న రంగాల్లో ఆయన రాణిస్తున్నారు. నాగార్జునకు వారసత్వంగా వచ్చిన అన్నపూర్ణ స్టూడియోతోపాటు పలు ఆస్తులున్నాయి. సినిమాల్లో వచ్చే రెమ్యునరేషన్ తోపాటు ప్రకటనల్ ద్వారా వచ్చే ఆదాయాన్ని కలుపుకున్నా ఇతర రంగాల నుంచి వచ్చే ఆదాయమే ఎక్కువగా ఉంటుంది. లిస్ట్‌లో రజినీకాంత్, రామ్ చరణ్, కమల్ హాసన్‌లాంటి హీరోలు ఉన్నాయి. అయితే, వీరందరి కంటే అత్యధిక ఆస్తులతో నెంబర్ వన్ స్థానంలో ఉన్న హీరో ఎవరో తెలుసా? ఆయన మరెవ్వరో కాదు.. టాలీవుడ్ మన్మథుడు, ‘బిగ్ బాస్’ తెలుగు హోస్ట్ అక్కినేని నాగార్జున. గత కొంతకాలంగా సీనియర్ హీరోలు కూడా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించడమే కాకుండా.. ఆ సినిమాల ద్వారా హిట్లు కూడా అందుకుంటున్నారు. అందుకే చాలావరకు సీనియర్ హీరోలంతా మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఫామ్‌లోకి వచ్చిన తర్వాత రెమ్యునరేషన్ విషయంలో కూడా తగ్గేదే లే అంటున్నారు. ఇటీవల ‘జైలర్’తో హిట్ అందుకున్న రజినీకాంత్.. కేవలం ఆ ఒక్క సినిమా కోసమే రూ.110 కోట్ల రెమ్యునరేషన్‌ను అందుకున్నారు. ఇక ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ.430 కోట్లు ఉంటుందని సమాచారం. ‘బిగిల్’, ‘మాస్టర్’, ‘బీస్ట్’, ‘లియో’లాంటి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న విజయ్.. ఒక్క సినిమాకు రూ.130 కోట్లను రెమ్యునరేషన్‌గా డిమాండ్ చేస్తున్నాడట. సీనియర్ హీరో కమల్ హాసన్ కూడా ‘ఇండియన్ 2’ కోసం రూ.150 కోట్లను పారితోషికంగా అందుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే వీరంతా ఎంత ఎక్కువ రెమ్యునరేషన్ అందుకున్నా ఆస్తుల విషయంలో మాత్రం టాలీవుడ్ సీనియర్ హీరో నాగార్జుననే టాప్ స్థానంలో ఉన్నట్టు సమాచారం.ప్రస్తుతం అక్కినేని నాగార్జున ఆస్తుల విలువ దాదాపు రూ.3010 కోట్లు ఉంటుందని ఓ రిపోర్టులో తేలింది. ఈ 64 ఏళ్ల సీనియర్ హీరో ప్రస్తుతం హీరోగా మాత్రమే కాకుండా నిర్మాత, హోస్ట్‌గా, బిజినెస్‌మ్యాన్‌గా కూడా తన సక్సెస్‌ను కొనసాగిస్తున్నారు. తన కెరీర్‌ను ప్రారంభించినప్పటి నుంచి నాగార్జున.. దాదాపు 100 సినిమాల్లో నటించారు. ఒక్కొక్క సినిమాకు రూ.9 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ ద్వారా సినిమాలను నిర్మిస్తూ.. నిర్మాతగా కూడా బాగానే సంపాదిస్తున్నారు. దీంతో పాటు రియల్ ఎస్టేట్, స్పోర్ట్స్ లాంటి వాటిలో కూడా నాగ్ పెట్టుబడులు పెట్టారు. అంతే కాకుండా హైదరాబాద్‌లో ఒక కన్వెషన్ సెంటర్‌ను కూడా ప్రారంభించారు. సినిమాలతో పాటు బ్రాండ్స్ వల్ల కూడా నాగార్జునకు భారీ పారితోషికమే లభిస్తోందిప్రస్తుతం హైదరాబాద్‌లో నాగార్జున నివసిస్తున్న ఇంటి విలువ దాదాపు రూ.45 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. డియా కథనాల ప్రకారం 63 ఏళ్ల కింగ్ నాగార్జున (నాగార్జున మూవీస్) ఒక చిత్రానికి 9 నుండి 20 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తారు. ఇది కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్ కోసం 2 కోట్ల రూపాయలు వసూలు చేస్తారు. అనేక వ్యాపారాలలో పెట్టుబడి కూడా పెట్టారు. ఒకప్పుడు నాగార్జున ‘మా టీవీ’కి ఓనర్‌గా ఉండగా, ఆ తర్వాత దానిని ‘స్టార్ మా’కి అమ్మేశారు. తన తండ్రి నాగేశ్వరరావు ప్రారంభించిన అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాగార్జున కూడా భాగస్వామి. దీంతోపాటు హైదరాబాద్‌లోని ఒక కన్వెన్షన్ సెంటర్ కు యజమాని. అంతేకాదు.. ఒక మీడియా స్కూల్‌ను కూడా నడుపుతున్నారు.ఇక నాగార్జునకు సొంతంగా ఎన్నో లగ్జరీ కార్లు, సౌకర్యవంతమైన బంగ్లాలతో పాటు ప్రైవేట్ జెట్ కూడా ఉంది. రూ.3010 కోట్ల ఆస్తులతో నాగార్జున.. మొదటి స్థానంలో ఉండగా.. రూ.2200 కోట్ల ఆస్తులతో వెంకటేశ్ రెండో స్థానంలో ఉన్నారు. ఈ ఇద్దరి తర్వాత రూ.1650 కోట్ల ఆస్తులతో చిరంజీవి మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. చిరంజీవి తనయుడు రామ్ చరణ్ రూ.1370 కోట్ల ఆస్తులతో నాలుగో స్థానంలో ఉన్నాడు.



## ఐపీఎల్-2024కి దూరంగా ఉండాలని

# బెన్ స్టోక్స్ నిర్ణయం

**గత సీజన్ లో సీఎస్కే జట్టుకు ప్రాతినిధ్యం వహించిన స్టోక్స్**
**రూ.16.25 కోట్లకు స్టోక్స్ ను కొనుగోలు చేసిన సీఎస్కే**
**మోకాలి గాయంతో దాదాపు టోర్నీ అంతా రిజర్వ్ బెంచ్ కే పరిమితం**
**ఐపీఎల్-2024 సీజన్ కు ముందు టీమిండియా-ఇంగ్లండ్ మధ్య 5 టెస్టుల సిరీస్**



జాతీయ జట్టు కోసం ఐపీఎల్ కు దూరం కానున్న స్టోక్స్గత ఐపీఎల్ సీజన్ లో ఫిట్ నెస్ లేక దాదాపు టోర్నీ మొత్తం రిజర్వ్ బెంచ్ కే పరిమితమైన ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ కు కూడా దూరం కానున్నాడు. ఐపీఎల్-2023లో స్టోక్స్ ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.16.25 కోట్ల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. అయితే స్టోక్స్ ఆ సీజన్ లో ఆడింది రెండు మ్యాచ్ లే. మోకాలి గాయం తిరగబెట్టడంతో టోర్నీలో మిగిలిన మ్యాచ్ లు ఆడలేకపోయాడు. ఈ నేపథ్యంలో, చెన్నై సూపర్ కింగ్స్ బెన్ స్టోక్స్ విషయంలో ఇవాళ ఓ ప్రకటన చేసింది. ఐపీఎల్-2024లో స్టోక్స్ ఆడడంలేదని వెల్లడించింది. పనిభారం, ఫిట్ నెస్ సమస్యల వల్ల స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సీఎస్కే వివరించింది. ఐపీఎల్-2024 సీజన్ కు ముందు ఇంగ్లండ్ జట్టు టీమిండియాతో 5 టెస్టుల సిరీస్ ఆడనుందని, ఐపీఎల్ ముగిశాక టీ20 ప్రపంచకప్ జరగనుందని... ఈ నేపథ్యంలో, స్టోక్స్ నిర్ణయాన్ని సీఎస్కే యాజమాన్యం గౌరవిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 32 ఏళ్ల స్టోక్స్ ఐసీసీ వరల్డ్ కప్ కోసం వన్డే ఫార్మాట్లో రిటైర్ మెంట్ ను కూడా పక్కనబెట్టి ఇంగ్లండ్ జట్టులోకి వచ్చాడు. అయితే, టోర్నీలో తొలి మూడు మ్యాచ్ లకు దూరంగా ఉన్న స్టోక్స్... మిగతా మ్యాచ్ ల్లోకి అందుబాటులోకి వచ్చినా అప్పటికే ఇంగ్లండ్ కుదేలైంది. ఈ టోర్నీలో స్టోక్స్ ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలు సాధించాడు. అయితే, తాను ఆడిన 6 మ్యాచ్ ల్లో స్టోక్స్ ఒక్క మ్యాచ్ లోనూ బౌలింగ్ చేయలేదు.

# థ్రిల్లింగ్ మ్యాచ్‌లో టీమిండియాదే విజయం

**ఆసీస్ తో ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్‌లో టీమిండియా బోణీ**
**209 పరుగుల లక్ష్యాన్ని 19.5 ఓవర్లలో ఛేదించిన టీమిండియా**
**రాణించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడిన రింకూ సింగ్**



ఆస్ట్రేలియాతో విశాఖలో జరిగిన తొలి టీ20 మ్యాచ్ లో టీమిండియా 2 వికెట్లతో విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 209 పరుగుల లక్ష్యాన్ని 19.5 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (80), ఇషాన్ కిషన్ (58) రాణించగా, ఆఖర్లో రింకూ సింగ్ (22 నాటౌట్) కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు, సూర్య కుమార్ యాదవ్ కేవలం 42 బంతుల్లోనే 80 పరుగులు చేశాడు. ధాటిగా ఆడిన ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్ మన్ 9 ఫోర్లు, 4 సిక్సులు బాదాడు. ఇషాన్ కిషన్ 39 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులతో 58 పరుగులు చేశాడు. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ (0) రనౌట్ కాగా, మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ 8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 21 పరుగులు చేశాడు. ఈ పోరు చివరి బంతి వరకు సాగినా... రింకూ సింగ్ పవర్ హిట్టింగ్ తో టీమిండియా గెలుపు తీరాలకు చేరింది. ఆఖరి ఓవర్లో 7 పరుగులు కావాల్సి ఉండగా... టీమిండియా 3 వికెట్లు చేజార్చుకుంది. అక్షర్ పటేల్ బంతిని గాల్లోకి కొట్టి బౌలర్ అబ్బాట్ కే క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాతి బంతికే రవి బిష్ణోయ్ రనౌట్ అయ్యాడు. చివరి 2 బంతుల్లో 2 పరుగులు అవసరమైన స్థితిలో, అర్షదీప్ రనౌట్ కావడంతో, చివరి బంతికి 1 పరుగు కావాల్సి వచ్చింది. క్రీజులో ఉన్న రింకూ సింగ్ బలంగా కొట్టిన షాట్ నేరుగా స్టాండ్స్ లో పడింది. కేవలం 1 పరుగు అవసరమైన ఆ దశలో రింకూ సిక్స్ కొట్టినప్పటికీ, అది నోబాల్ కావడంతో ఆ 6 పరుగులు స్కోరుకు జతకలవవు. నోబాల్ కు వచ్చిన ఎక్స్ ట్రాతోనే టీమిండియా విజయం సాధించినట్టయింది. రింకూ 14 బంతుల్లో 4 ఫోర్లతో 22 పరుగులు చేశాడు.ఆసీస్ బౌలర్లలో లెగ్ స్పిన్నర్ తన్వీర్ సంఘా 2, బెహ్రెండార్ఫ్ 1, మాథ్యూ షార్ట్ 1, షాన్ అబ్బాట్ 1 వికెట్ తీశారు. ఈ విజయంతో 5 మ్యాచ్ ల సిరీస్ లో టీమిండియా 1-0తో ముందంజ వేసింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 26న తిరువనంతపురంలో జరగనుంది.

## వరల్డ్ కప్ ఫైనల్లో ఆసీస్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడానికి కారణం ఇదే!

**భారత గడ్డపై జరిగిన వరల్డ్ కప్ లో విజేతగా నిలిచిన ఆసీస్**
**అందరినీ ఆశ్చర్యానికి గురిచేసి ఆసీస్ టాస్ నిర్ణయం**
**బ్యాటింగ్ తీసుకోకుండా బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ కమిన్స్**
**ఇదే విషయాన్ని ఆసీస్ చీఫ్ సెలెక్టర్ ను అడిగిన అశ్విన్**



ఇటీవల ముగిసిన వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియా విజేతగా నిలవడం తెలిసిందే. ఫైనల్లో ఆసీస్ 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. ఈ టైటిల్ పోరులో ఆసీస్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఎంతో ఒత్తిడి ఉండే ఫైనల్ మ్యాచ్ లో ఆసీస్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం క్రికెట్ పండితులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. దీనిపై టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియా సెలెక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీని అడిగాడు. అందుకు బెయిలీ చెప్పిన సమాధానం అశ్విన్ ను విస్మయానికి గురిచేసింది. "మేం భారత్ లో అనేక సిరీస్ లతో పాటు ఐపీఎల్ కూడా ఆడాం. అందుకే మాకు ఇక్కడి పిచ్ లపై చక్కని అవగాహన ఉంది. మామూలుగా ఎర్రమట్టి పిచ్ లపై మ్యాచ్ జరిగేకొద్దీ పగుళ్లు వస్తాయి. అలాంటి పిచ్ లపై తేమ ప్రభావం కూడా పెద్దగా ఉండదు. కానీ నల్ల మట్టితో చేసిన పిచ్ లు అందుకు భిన్నంగా ఉంటాయి. నల్ల మట్టి పిచ్ లు మధ్యాహ్నం సమయంలో స్పిన్ కు అనుకూలిస్తుంటాయి... రాత్రివేళ బాగా గట్టిపడి లైట్ల వెలుగులో బ్యాటింగ్ కు అనుకూలంగా ఉంటాయి" అని బెయిలీ వివరించాడని అశ్విన్ తెలిపాడు. వాస్తవానికి... ఆసీస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకునేలా చూడు దేవుడా అని ప్రార్థనలు కూడా చేశానని ఈ ఆఫ్ స్పిన్నర్ వెల్లడించాడు. ఎందుకంటే అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలోని పిచ్ ను చాలామంది అర్థం చేసుకోలేరని తెలిపాడు. కానీ ఆస్ట్రేలియన్లు పిచ్ ను చక్కగా అర్థం చేసుకున్నారని, అందుకే వాళ్లు టాస్ గెలిచి బౌలింగ్ తీసుకున్నారని అశ్విన్ వివరించాడు.

## ఆస్ట్రేలియాతో ఆడటం ఎప్పుడూ ఉత్కంఠభరితమే: సచిన్

**ఆస్ట్రేలియాతో ఎన్నో క్లిష్టమైన మ్యాచ్ లు ఆడామన్న సచిన్**
**కొందరు ప్లేయర్లతో జీవితకాల అనుబంధాన్ని పెంచుకున్నామని వ్యాఖ్య**
**ఈరోజు యంగ్ క్రికెట్ టీమ్ ఫీల్డ్ లో అడుగుపెడుతోందన్న సచిన్**

వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ లో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా ఓటమిపాలు అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాతో ఆడటం ఎప్పుడూ ఉత్కంఠభరితంగానే ఉంటుందని చెప్పారు. ఆస్ట్రేలియాతో క్లిష్టమైన మ్యాచ్ లు ఎన్నో ఆడామని... ఇదే సమయంలో కొందరు అద్భుతమైన ఆసీస్ ప్లేయర్లతో జీవితకాల అనుబంధాన్ని ఏర్పరుచుకున్నామని అన్నారు. ఈరోజు ఆస్ట్రేలియాతో టీమిండియా టీ20 సిరీస్ ప్రారంభం అవుతున్న సంగతి తెలిసిందే. దీనిపై ఆయన స్పందిస్తూ... యంగ్ ఇండియన్ టీమ్ ఈరోజు ఫీల్డ్ లో అడుగుపెడుతోందని చెప్పారు. సాయంత్రం 6 గంటలకు జియో సినిమాలో జనరేషన్ నెక్స్ట్ లో తన కార్యక్రమాన్ని చూడాలని సూచించారు.

## విశాఖ టీ20లో ఇంగ్లిస్ విధ్వంసక సెంచరీ...

# ఆసీస్ భారీ స్కోరు

**విశాఖలో టీమిండియా, ఆసీస్ మధ్య తొలి టీ20**
**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా**
**50 బంతుల్లో 110 పరుగులు చేసిన జోష్ ఇంగ్లిస్**
**11 ఫోర్లు, 8 సిక్సులు బాదిన ఆసీస్ బ్యాటర్**
**స్టీవ్ స్మిత్ అర్ధసెంచరీ**




విశాఖలో టీమిండియాతో తొలి టీ20లో ఆస్ట్రేలియా జట్టు భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ఆసీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 208 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ సూపర్ సెంచరీ నమోదు చేయడం ఈ ఇన్నింగ్స్ లో హైలైట్. జోష్ ఇంగ్లిస్ 50 బంతుల్లోనే 110 పరుగులు చేయడం విశేషం. టీమిండియా యువ బౌలర్లను ఇంగ్లిస్ ఉతికారేశాడు. అతడి స్కోరులో 11 ఫోర్లు, 8 సిక్సులు ఉన్నాయి. అంతకుముందు, ఓపెనర్ గా వచ్చిన స్టీవ్ స్మిత్ 41 బంతుల్లో 8 ఫోర్లతో 52 పరుగులు చేశాడు. స్మిత్ రనౌట్ రూపంలో వెనుదిరిగాడు. చివర్లో టిమ్ డేవిడ్ (19 నాటౌట్) ధాటిగా ఆడడంతో 200 మార్కు దాటింది. టీమిండియా బౌలర్లలో రవి బిష్ణోయ్ 1, ప్రసిద్ధ్ కృష్ణ 1 వికెట్ తీశారు.

## ఆస్ట్రేలియాతో టీ20.. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఇండియా..

# తుది జట్లు ఇవే

**వైజాగ్ లో ఇండియా - ఆస్ట్రేలియా తొలి టీ20**
**టీమిండియా కెప్టెన్ గా సూర్యకుమార్ యాదవ్**
**వరల్డ్ కప్ ఆడిన వారిలో ముగ్గురు మినహా అందరికీ విశ్రాంతి**



వరల్డ్ కప్ లో ఓటమి బాధ నుంచి ఇంకా బయట పడక ముందే టీమిండియా మరో సిరీస్ కు రెడీ అయింది. ఆస్ట్రేలియా - ఇండియాల మధ్య టీ20 సిరీస్ ప్రారంభమయింది. టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నాడు. వరల్డ్ కప్ ఆడిన వారిలో సూర్య, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్ మాత్రమే ఈ టీమ్ లో ఉన్నారు. వైజాగ్ లో జరుగుతున్న తొలి టీ20లో టీమిండియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. టీమిండియా జట్టు: యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, రింకూ సింగ్, అక్సర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, ముఖేశ్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ. ఆస్ట్రేలియా జట్టు: స్టీవ్ స్మిత్, మ్యాథ్యూ షార్ట్, జోస్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అరోన్ హార్డీ, స్టొయినిస్, టిమ్ డేవిడ్, మాథ్యూ వేడ్ (కెప్టెన్), సీన్ అబాట్, నాథన్ ఇల్లిస్, జేసన్ బెహ్రెన్ డాఫ్, తన్వీర్ సంగా.

## మీడియా సమావేశంలో ఇద్దరు విలేకరులే కనిపించడంతో ఆశ్చర్యపోయిన టీమిండియా కెప్టెన్

**టీమిండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టీ20 సిరీస్**
**నేడు వైజాగ్ లో తొలి టీ20 మ్యాచ్**
**టీమిండియాకు తాత్కాలిక సారథిగా వ్యవహరిస్తున్న సూర్య కుమార్ యాదవ్**



ఇవాళ విశాఖలో టీమిండియా, ఆస్ట్రేలియా జట్లు తొలి టీ20 మ్యాచ్ ఆడనున్నాయి. ఈ మ్యాచ్ ముంగిట మీడియా సమావేశానికి హాజరైన టీమిండియా తాత్కాలిక సారథి సూర్యకుమార్ యాదవ్ కు ఊహించని అనుభవం ఎదురైంది. మీడియా సమావేశం జరిగే హాల్లో ఇద్దరు విలేకరులు మాత్రమే కనిపించడంతో సూర్యా భాయ్ ఆశ్చర్యానికి గురయ్యాడు. మీ ఇద్దరేనా వచ్చింది...? అంటూ నవ్వుతూ ప్రశ్నించాడు. ఆపై కాసేపు మ్యాచ్ గురించి మాట్లాడి వెళ్లిపోయాడు.ఇటీవలే వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా, ఆసీస్ జట్లు తలపడగా... ఆసీస్ విజేతగా అవతరించింది. తాజాగా, ఇరు జట్ల మధ్య 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ కు రెండు జట్లలోని ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చారు. టీమిండియాకు సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీ వహిస్తుండగా, ఆసీస్ జట్టుకు వికెట్ కీపర్ మాథ్యూ వేడ్ నాయకత్వం వహిస్తున్నాడు.


## క్రికెట్ ప్రచారంలో కీర్తి సురేశ్... ఫొటోలు ఇవిగో!

**కేరళ క్రికెట్ సంఘం బ్రాండ్ అంబాసిడర్ గా కీర్తి సురేశ్**
**ఈ నెల 26న తిరువనంతపురంలో టీమిండియా-ఆసీస్ టీ20**
**టికెట్ల అమ్మకాలు ప్రారంభించిన కీర్తి సురేశ్**
**కేరళ మహిళా క్రికెటర్లతో చిట్ చాట్**

దక్షిణాది బ్యూటీ కీర్తి సురేశ్ కొత్త అవతారం ఎత్తారు. ఇప్పుడామె క్రికెట్ ప్రచారకర్తగా మారారు. కీర్తి సురేశ్ కేరళ క్రికెట్ సంఘం తరఫున బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, టీమిండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఈ నెల 26న జరిగే రెండో టీ20 మ్యాచ్ కు కీర్తి సురేశ్ టికెట్ల అమ్మకాలను ప్రారంభించారు. ఈ మ్యాచ్ కేరళలోని తిరువనంతపురంలో జరగనుంది.

టికెట్ల అమ్మకాల ప్రారంభం సందర్భంగా కీర్తి సురేశ్ కేరళ మహిళా క్రికెటర్లతో ముచ్చటించారు. వారితో కలిసి ఫొటోలు దిగారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. భవిష్యత్ మహిళా క్రికెట్ తారలు వీళ్లేనంటూ కొనియాడారు. ఇటువంటి ప్రతిభావంతులైన, హుషారైన మహిళా క్రికెటర్లను కలుసుకోవడం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని కీర్తి సురేశ్ తెలిపారు. కేరళ గర్వించదగ్గ క్రికెటర్ మిన్ను మణితో ముచ్చటించానని వెల్లడించారు.

త్వరలో జరిగే టీమిండియా-ఆసీస్ టీ20 మ్యాచ్ టికెట్ల అమ్మకాలు ప్రారంభించడం ఆనందదాయకం అని వివరించారు. కేరళ క్రికెట్ అసోసియేషన్ కు సౌహార్ద్ర రాయబారిగా వ్యవహరిస్తుండడం తనకు దక్కిన విశేష గౌరవంగా భావిస్తానని కీర్తి సురేశ్ పేర్కొన్నారు.





# నలభై ఏండ్ల మీ కలలను సాకారం చేసిన చరిత్ర నాదే

**పదవులిచ్చి గౌరవిస్తే పైసల కోసం మోసం చేసిండ్లు**
**ప్రజల కోసం కాదు స్వప్రయోజనాల కోసమే పార్టీలు మారుతుండ్లు**
**ప్రభుత్వ పథకాలతో పాటు సొంతంగా సేవలు చేస్తానని హామీ ఇస్తున్నా**
**నేను పని చేయని ఊరు లేదు**
**నా సాయం అందని కుటుంబం లేదు**
**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

తెలంగాణ వీణ, మంథని : నలభై ఏండ్ల మీ కలలను సాకారం చేసిన చరిత్ర నాదేనని, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన అనేక అభివృద్ధి పనులను నాలుగేండ్లలో చేసి చూపించానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం మంథని మండలం విలోచవరం, పోతారం,ఉప్పట్ల గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో పాలకులు ప్రజల కష్టాలు, కన్నీళ్లు పట్టించుకోలేదన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అయితే గ్రామాలు ప్రగతిబాటలో పయనించాలని ఆలోచన చేస్తూ ఇక్కడి స్థానిక నాయకులను ప్రోత్సహిస్తే కోట్లాది రూపాయలు సంపాదించుకుని పార్టీలు మారుతున్నారని అన్నారు. స్థానికంగా ప్రజల నుంచి తిరస్కరించబడి, రాజకీయ భవిష్యత్ లేకుంటే అన్నా నీవే దిక్కు అంటూ వస్తే నమ్మి అన్నం పెడితే సున్నం పెట్టాడని ఆయన వివరించారు. బీసీలు,ఎస్సీలు ఎదుగాలని, సమాజంలో మంచి గౌరవించబడాలని ఆలోచన చేసి పదవులు ఇస్తే పైసల కోసం మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు మారడానికి ఒక సమయం, ఒక లెక్క ఉంటుందని, కానీ ఇక్కడ మాత్రం నాయకులు అమ్ముడు పోయి ఊర్లకు చెడ్డపేరు తీసుకువస్తున్నారని అన్నారు. విలోచవరం గ్రామానికి చెందిన ఓ నాయకుడిని ఆదరించి అన్నం పెడితే ఈ ఊరిలో అభివృద్ధిని అడ్డుకున్నాడని, కేవలం పైసల కోసం ఇక్కడి సర్పంచ్‌ను సైతం ఇబ్బంది పెట్టాడని అన్నారు. గొప్ప పదవులు వస్తే ఊరికి ఉపకారం చేయాలని, అక్కడి సర్పంచ్‌కు సహకారం అందించేలే కానీ అభివృద్ధిని అడ్డుకోవద్దని హితవు పలికారు. పది మంది ఎంపీటీసీలు ఛీ కొట్టితే ఒక్క ఎంపీటీసీకి డబ్బులిస్తే నా పదవి ఉంటదని చెప్పితే లక్ష రూపాయలు తానే ఇచ్చానని, ఆ పైసలు ఇస్తే తీసుకుని ఈనాడు పార్టీ మారి నీతులు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. వీళ్లంతా ప్రజల కోసం పార్టీలు మారడం లేదని, కేవలం స్వప్రయోజనాల కోసమే పార్టీ మారుతున్నారని, రేపు మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్లీ ఇక్కడికే వస్తారన్నారు. ఇలాంటి నాయకుల గురించి ప్రజలు ఆలోచన చేయాలని ఊరికి కలంకం తెచ్చే నాయకులను ఊరి బయటనుంచే వెళ్లగొట్టాలన్నారు. లీడర్ అంటే ఆదర్శంగా ఉండాలని, దాసరి లక్ష్మి లాంటి దళిత బిడ్డకు లక్షలు ఇస్తామని తిరిగితే లక్షలు వద్దని తన వెంటే తిరుగుతుందని, ఇది లీడర్ లక్షణమని, కులం కాదు గుణం గొప్పదని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తనతో పాటు తిరిగే నాయకులకు సైతం పదవులు ఉండాలని గౌరవంగా ఉండాలని ఆలోచన చేస్తానని, సురేష్‌లాంటి ఎస్సీ బిడ్డను పక్కకు పెట్టుకోవడం తప్పా అని ప్రశ్నించారు. ఎస్సీ బీసీలు ఎదిగితే ఓర్చుకోలేని వాళ్లు ప్రజలకు ఏం మంచిచేస్తారని ఆయన ప్రశ్నించారు. అన్నం పెట్టిన కంచంలో మన్ను పోసిన చరిత్ర కల్గిన నాయకుల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేయాలని, ఈనాడు ఇక్కడ ద్రోహం చేయనోళ్లు రేపు అక్కడ ద్రోహం చేయరని గ్యారేంటీ ఏంటన్నారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ఏ రాజకీయ చరిత్ర లేకున్నా మీ ఆశీర్వాదంతో ఈ స్థాయికి ఎదిగానన్నారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే గొల్లపల్లి నుంచి ముకునూరు వరకు అభివృద్ధిపనులు చేయని గ్రామం లేదని, నా సాయం అందని కుటుంబం లేదన్నారు. పోతారం, విలోచవరం, ఉప్పట్లలాంటి గ్రామాల ప్రజలు అనేక ఏండ్లు గంగ రోడ్డు కోసం ఎదురుచూశారని, ఆనాడు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రిగా ఉన్న సమయంలో గంగ రోడ్డు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించాలన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ఊర్లకు గంగ రోడ్డు వేయించానని, గ్రామాల్లో బురదరోడ్డు లేకుండా సీసీ రోడ్లు వేయించానని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆనాడు ముకునూరు, నీలంపల్లి గ్రామాలకు చెందిన ఆడబిడ్డలు ప్రసవం కోసం పెద్దంపేట వాగు దాటలేక అక్కడే ప్రసవిస్తే బిడ్డ బొడ్డు పేగును బండరాళ్లతో కొట్టి తెంపిన సందర్భాలు ఉన్నారని, ఆడబిడ్డల కాన్పు కష్టాలు పట్టించుకోని చరిత్ర కాంగ్రెస్ పాలకులదేనన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పెద్దంపేట వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చానని, అలాగే అనేక వాగులపై వంతెన నిర్మాణాలు చేసి రాకపోకలు మెరుగుపర్చామన్నారు. ఈనాడు ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్ నాయకులు కేవలం ఆరు పథకాలు చెప్తున్నారే కానీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏంచేస్తాడో చెప్పడం లేదని, ఐదేండ్లు అధికారంలో ఉండి ఏ ఒక్క అడబిడ్డ పెండ్లికి, పేదబిడ్డ చదువుకు సాయంచేయలేదని, ఈనాడు ఎన్నికలు రాంగానే ఓట్ల కోసం గడియారాలు, చీరలు పంచుతున్నారని అన్నారు. మనల్ని ఓటు బ్యాంకుగానే చూస్తున్నారే తప్ప మన గురించి ఆనాడే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, పనులతో పాటు గొప్ప పథకాలు అమలు చేస్తున్నారని, తొమ్మిదేండ్లలో అమలు చేస్తున్న పథకాలతో పాటు కొత్తగా అమలు చేసే పథకాలు, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసే సేవలను బాజాప్తా చెప్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా ఎంతోమంది బీద ఆడబిడ్డల పెండ్లిళ్లు, పేద విద్యార్థులకు చదువులు, ఆస్పత్రుల్లో వైద్యం చేయించానని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే పింఛన్లు, రైతుబంధు పెంపు, సౌభాగ్యలక్ష్మిపేరిట ప్రతి మహిళకు మూడు వేలు, రైతుబీమా తరహాలో కేసీఆర్ ఐదు లక్షల బీమా, నాలుగు వందలకే గ్యాస్‌సిలిండర్ అందించడం జరుగుతుందని, ఈ పథకాలతో పాటు ప్రతి ఏటా పేదింటి ఆడబిడ్డలకు ట్రస్టు ద్వారా పెండ్లిళ్లు, పేద విద్యార్థులకు హైదరాబాద్‌లో రెండు హస్టల్‌లు ఏర్పాటు చేసి రూపాయి ఖర్చు లేకుండా ఉన్నత చదువులు చదివించే బాధ్యత తనదేన్నారు. అంతేకాకుండా గృహలక్ష్మిపథకం ద్వారా పేదకుటుంబాలకు ఇండ్లు మంజూరీ చేయించి ఆ ఇంటి నిర్మాణంతో తనవంతు సాయం చేసి దగ్గరుండి ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీసేవకుడిగా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





## ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్

తెలంగాణ వీణ, నాగర్ కర్నూల్ : బిజినపల్లి మండలం సర్కార్ పేట్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేయడం జరిగింది,అనంతరం గ్రామంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండా నాగేష్, బిజినపల్లి జడ్పిటిసి హరిచరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండలం నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు కోవర్టును కాను

**ప్రమాణం చేసిన బీజేపీ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి**

తెలంగాణ వీణ, సిద్దిపేట : సిద్దిపేట బీజేపీ అభ్యర్థి దూది శ్రీకాంత్ రెడ్డిపై బీఆర్ఎస్ కోవర్టు అంటూ సొంత పార్టీ నేతల ప్రచారంఆరోపణలు తిప్పుకొట్టేందుకు శ్రీకాంత్ రెడ్డి తడి బట్టలతో ప్రమాణం చేసారు. ద్దిపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో పసుపు నీళ్లు ఒంటిపై పోసుకుని తడి బట్టలతో ప్రమాణం చేసారు.

## 25, 26 తేదీల్లో రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన

తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఈనెల 25, 26 తేదీల్లో తెలంగాణలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు. ఈ మేరకు అయన పర్యటన ఖరారయింది. 25న భోదన్, ఆదిలాబాద్, వేములవాడలో కాంగ్రెస్ ప్రచార సభల్లో ప్రసంగిస్తారు. 6న కామారెడ్డి, సంగారెడ్డి, జహీరాబాద్ లో రాహుల్ ప్రచారం చేస్తారు.

## శాంతి భద్రతలలో తెలంగాణ నెంబర్ వన్

**హోం శాఖ మంత్రి మహ్మద్ అలీ**

తెలంగాణ వీణ, మానకొండూరు : సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని హోం శాఖ మంత్రి మహ్మద్ అలీ పేర్కొన్నారు . కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 10 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ల్యాండ్ అండ్ ఆర్డర్ లో దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. కాళేశ్వరం ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తున్నామని..24 గంటల కరెంటు తో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి హామీలను ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మానకొండూర్ లో రసమయి బాలకిషన్ ను మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంత కుముందు గట్టు దుద్దనపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు 100 మంది బిఆర్ఎస్ లో చేరగా.. మహమ్మద్ అలీ చేతుల మీదుగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు,జడ్పిటిసి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, లలితాపూర్ సర్పంచ్ మర్రి కొండయ్య, దుద్దనపల్లి సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ నెల్లి మురళి తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ సభ పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ వీణ, ములుగు : ములుగు జిల్లాలో ఈ నెల 24న సీఎం కెసిఆర్ ఎన్నికల పర్యటన సందర్భంగా,ముందస్తుగా సభాస్థలాన్ని రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి పరిశీలించారు.జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్,బహిరంగ సభ ప్రదేశాలను,సభా ఏర్పాటు పనులను పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని తంగేడి మైదానంలో లక్షమందితో సభకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విశాఖలో జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను వైసీపీ నేతలు పరామర్శిం చారు.ఈ ప్రమాదంలో విద్యార్థులు హాసిని ప్రియా, జీ.గాయత్రి, వాణి జయ రమ్య, భవేష్, లక్ష్య, చార్విక్, కుశాల్ కేజీ, కేయూష్ తీవ్రంగా గాయపడ్డారు. వీరికి విశాఖపట్నం లోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో చికిత్సలు అందిస్తున్నారు. క్షతగాత్రులను వైయస్ఆర్సీపీ రీజనల్ కో`ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మం త్రి గుడివాడ అమర్నాథ్, ప్రజా ప్రతినిధులు పరామర్శించారు. పిల్లల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పా రు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## కాంగ్రెస్ బిజెపిలు మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెట్టాలని చూస్తుండ్రు

**అధికారంలో ఉండి బీసీ రిజర్వేషన్ చట్టాలను తీసుకురాలే**
**మంథనిలో బీపీ మండల విగ్రహాన్ని పెట్టిన ఘనత పుట్టమధుదే**
**బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌కు సమాజ్‌వాద్ పార్టీ సంపూర్ణ మద్దతు**
**సమాజ్‌వాద్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతియాదవ్**




మంథని దేశంలో అనేక ఏండ్లుపరిపాలన చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీ బలహీనవర్గాలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెట్టి మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని సమాజ్ వాద్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ్‌వాద్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి సూచన మేరకు మంథనిలో బీసీ బిడ్డ బలహీనవర్గాలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు సమాజ్‌వాద్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ములాయం సింగ్ యాదవ్ పేద కుటుంబం నుంచి వచ్చి మూడుసార్లు ఉత్తర్‌ప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా, రెండు పర్యాయాలు దేశ రక్షణ మంత్రిగా పనిచేశారని వివరించారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా బీపీ మండల విగ్రహాన్ని మంథని నడి ఒడ్డున ఏర్పాటు చేసిన ఘనత కేవలం బీసీ బిడ్డ పుట్ట మధుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు దేశంలో కాంగ్రెస్ బీజేపీ చాలా కాలం అధికారంలో ఉన్నా బీసీలకు రాజ్యాధికారం అందించలేదన్నారు. ఈనాడు ఓ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అని, మరోసారి కులగణన చేపడుతామని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. అయితే బీజేపీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రిని, కులగణన ఎందుకు సాధ్యం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ చట్టం వాళ్ల చేతుల్లో ఉన్న సమయంలో పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకువచ్చినప్పుడు బీసీ ముఖ్యమంత్రి ప్రకటన చేయాల్సిన అవసరం లేదన్నారు. అలాంటి చట్టం వస్తే దేశంలో సగం రాష్ట్రాలకు బీసీలు ఏ పార్టీలో ఉన్నా ముఖ్యమంత్రి అయ్యేవారని అన్నారు. అలాంటి చట్టాన్ని కాంగ్రెస్ బీజేపీ పార్టీలు ఎందుకు తీసుకురాలేదని ఆయన ప్రశ్నించారు.మంథని నియోజకవర్గంలో బీసీలను అణగదొక్కేందుకు అగ్రకులానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ద కుట్ర చేస్తున్నారని అలాంటి వారి కుట్రను పటాపంచలు చేసి బీసీ బిడ్డ పుట్టమధుకు ప్రజలు బ్రహ్మరథం పట్టాలని ఆయన అన్నారు రాష్ట్రంలో నమ్మదగిన విశ్వాసం ఉన్న నాయకులు సీఎం కేసీఆర్ అని ఆయన నాయకత్వంలోనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ బిడ్డ పుట్ట మధూకర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకులు, అభిమానులు కలిసి కట్టుగా ప్రచారం చేయాలని, ఆయన గెలుపుతోనే బీసీ వర్గాలకు మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మండల అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ జూలపల్లి మండలాధ్యక్షుడు మారం వెంకటరమణ ఎండి సర్వర్లు పాల్గొన్నారు

## అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తాం

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటాం**
**కాంగ్రెస్ రాగానే రేషన్ షాపులలో సన్న బియ్యం అందిస్తాం**
**మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు**

తెలంగాణ వీణ, మంథని : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంథని నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని,కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటామని మంథని ఎమ్మెల్యే అభ్యర్థి ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలములోని అన్సన్పల్లి ,నాచారం గ్రామ పంచాయతీ లో ఏఐసీసీ సెక్రెటరీ, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మలహ్రావు మండలంలోని పలు గ్రామాలలో కార్నర్ సమావేశములో పాల్గొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ వారు ఇందిరమ్మ ఇండ్లలో నివాసముంటూ కాంగ్రెస్ ను విమ ర్శించడం తగదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఎవరికి రాలేదని, కనీసం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులలో పేర్లను కూడా నమోదు చేయలేదన్నారు.చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. తరుగు పేరిట రైతులను మోసం చేశారు. తాము గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నిత్యావసర ధరలు పెరిగినాయని కాంగ్రెస్ హయం లో రు.185 ల కే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేశామని ఇప్పుడు రేషన్ షాప్ బియ్యం షాప్ ఐపోయిందన్నారు. కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం అందిస్తామని,500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితమన్నారు.అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు.రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది. కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్తో పాటు భూపాలపల్లి



థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలంతా విషయాలను గ్రహించి చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతితులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ లో నా మొఖం కనిపించవద్దని కేసీఅర్ ఎన్నో కోట్లు ఖర్చు పెట్టిండు

**హుజూరాబాద్‌కు వస్తే నీ మొఖం చెల్తదా నా మొఖం చెల్తదో రా అని అంటే రాలేదు అందుకే నేనే గజ్వేల్‌కు వచ్చిన: బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్**

తెలంగాణ వీణ, సిద్దిపేట : జిల్లాలోని గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ''నా మొఖం అసెంబ్లీ లో కనిపించవద్దని కేసీఅర్ నాపై ఎన్నో కోట్లు ఖర్చు పెట్టిండు. కేసీఆర్ హుజూరాబాద్‌కు వస్తే నీ మొఖం చెల్తదా నా మొఖం చెల్తదో రా అని అంటే రాలేదు కాబట్టి నేనే గజ్వేల్‌కు వచ్చిన'' అని చెప్పుకొచ్చారు. ఎక్కడెక్కడ లీడర్ ఉంటడో అక్కడ భారతీయ జనతా పార్టీ ఉంటదని దుబ్బాక ప్రజలు నేర్పించారన్నారు. బీజేపీ అధికారం లో వచ్చిన వెంటనే వడ్లకి మద్దతు ధరగా క్వింటాలుకు రూ.3100లు చేస్తామని హామీ ఇచ్చారు. రూపాయి ఖర్చు కాకుండా కార్పొరేట్ వైద్యం అందించే జుమ్మేదారి కోసమే ఓట్లు అడుగుతున్నామని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సింగరేణికి మనుగడ

**శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం**

తెలంగాణ వీణ , కమాన్ పూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సింగరేణికి మనుగడ ఉంటుందని ఏఐటీయూసీ ఆర్.జి.3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆర్ జి త్రీ సింగరేణి సంస్థ ఓసిపి 2 ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ తోనే సింగరేణి కార్మికులకు న్యాయం జరిగిందని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పక్షాన్ని కార్మికులు ఉన్నారని అన్నారు ప్రతి ఒక కార్మికుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కోట రవీందర్ రెడ్డి, సత్రం సమ్మయ్య సందెల కుమార్ ఉయ్యాల కుమారస్వామి డి మంగయ్య బిక్ష నాయక్ బుచ్చయ్య చంద్రు మల్లయ్య కే ఎన్ చారి శివానంద రావు వీరగోని లక్ష్మయ్య తాటికొండ మొగిలి సుగెందర్ రావు శ్రీనివాస చారి రమేష్ గుంటుక కిష్టయ్య శ్రీనివాస్ తిరుపతి జవ్వాజి అంజి ఇంకా కార్యకర్తలు అభిమానులు గంట వెంకటరమణారెడ్డి, అరేల్లి కొమురయ్య, దేవక్క, తోట చంద్రయ్య, రోడ్డు బాపు, వనం రామచంద్రరావు, బండారి సదానందం, బర్ల శ్రీనివాస్, కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్, ఉడుత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written